



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 191 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 22 మార్చి 2025 పేజీలు : 12 వెల : 2/-


# ఆ హోటళ్లకు అనుమతులు రద్దు



- ఏడుకొండల్లో వ్యాపారీకరణను అనుమతించం
- అందుకే గత ప్రభుత్వం ఇచ్చిన 35.32 ఎకరాలను రద్దు చేస్తున్నాం
- అన్నిరాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు
- గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి నూతన ట్రస్ట్.. ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం వితరణ
- అన్నదానానికి రూ.44 లక్షల విరాళం.. కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారి దర్శనం

**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** శ్రీవారి ఏడుకొండల్లో వ్యాపారీకరణను (కమర్షియలైజేషన్) అనుమతించబోమని, వాటి పరిధిలో గత ప్రభుత్వం హోటళ్ల నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణితో కలిసి సంప్రదాయ వస్త్రధారణతో వైకుంఠం క్యూకాంప్లెక్స్ నుంచి ఆలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. దేవాన్ష్ పేరిట ఒకరోజు అన్నప్రసాద కార్యక్రమానికి రూ.44 లక్షలు విరాళంగా అందించారు. మనవడితో కలిసి చంద్రబాబు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. అనంతరం మిగతా 2

# 50% పచ్చదనం లక్ష్యం




50% పచ్చదనం లక్ష్యం

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడి

ఏపీ నగర వనాల లోగో ఆవిష్కరణ

అమరావతి, **విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో పచ్చదనం 50శాతానికి పెంచడానికి, అటవీ అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏపీ నగర వనాల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దార్శనీక నాయకత్వంలో అడవులు, పులుల కారిడార్‌ను బలోపేతం చేయడానికి, క్షీణించిన ఆవాసాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సహజ అడవులను అనుకరించే పట్టణ పచ్చని ప్రదేశాలను సృష్టించడం లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2




## ఉగ్రవాదులారా జరభద్రం !

### భారత్ సంచలన నిర్ణయం!

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** సరిహద్దు వెంబడి కూర్చున్న ఉగ్రవాదులను, శత్రువులను ఎదుర్కోవడానికి భారత రక్షణ మంత్రిత్వ శాఖ మరో పెద్ద అడుగు వేసింది. ఏ దేశమైనా అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే.. ప్రధానంగా ఆర్థికంగా, సామాజికంగానే కాకుండా భద్రతా పరంగానూ ఎప్పటికప్పుడు అప్ డేట్ అవుతుండాలి! ఆ దేశ రక్షణ దళాల బలాలు గుర్తుకు వస్తే శత్రువుల వెన్నులో వణుకు పుట్టాలని చెబుతారు! ఈ నేపథ్యంలో.. భారత్ కు ఉగ్రవాదుల ముప్పు ఎప్పుడూ ఉంటూనే ఉంటుందని చెబుతుంటారు. వారు ఎక్కడి నుంచి వస్తున్నారు.. వారిని ఎవరు ప్రోత్సహిస్తున్నారు.. వారికి ఎవరు ఆశ్రయం కల్పించి భారత్ మిగతా 2




# బాబే మరో 15 ఏళ్లు

## వైసీపీకి చెక్ పెట్టిన పవన్ !


**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రాజకీయ పరిణతి లేదని ఎవరైనా అనుకుంటే వారు పప్పులో కాలేసినట్లే. పవన్ లో ఆ పరిణతి చాలా ఎక్కువ అని పదేళ్ళ ఆయన రాజకీయ ప్రస్థానంలో అనేక సార్లు రుజువు అయింది. ఒంటరిగా పోటీ చేసి వీర మరణం పొందలేను అని 2024 ఎన్నికలకు ముందు ఆయన అన్నారంటేనే అందులోనూ ఒక వ్యూహం ఉంది. ఏపీలో టీడీపీ బలాన్ని ఆ పార్టీ చరిత్రను రికార్డులను పవన్ అంగీకరిస్తున్నారు. అదే సమయంలో చంద్రబాబు అర్ధశతాబ్దపు రాజకీయ అనుభవానికి ఆయన ఎంతో విలువ ఇస్తున్నారు. వీటితో పాటు ఏపీ సుదీర్ఘమైన అభివృద్ధిని తాను కట్టుబడి ఉన్నాను తప్ప పదవుల కోసం కాదని ఆయన చెప్పదలచారు. ఇవన్నీ కలసే పవన్ నోటి వెంట సంచలన రాజకీయ ప్రకటన వచ్చిందని భావించాలి. ఏపీ శాసనసభ మిగతా 2

## పోసానికి బెయిల్ మంజూరు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** పోసాని కృష్ణ మురళికి సీఐడీ కేసులో బెయిల్ లభించింది. ఈ మేరకు గుంటూరు కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. అయితే... పోసానికి తాజాగా సీఐడీ కేసులో బెయిల్ రావడంతో బయటకు వచ్చే అవకాశం ఉందా.. లేక, మిగతా 2

## హైకోర్టు కెక్కిన యాంకర్ శ్యామల



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రముఖ టెలివిజన్ యాంకర్, వైసీపీ నాయకురాలు శ్యామల తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ప్రముఖ టెలివిజన్ యాంకర్ , వైసీపీ నాయకురాలు శ్యామల తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టును మిగతా 2

# సభ్యులపై సంతకాల ఆరోపణ

## జగన్ రియాక్షన్ ఏంటి..?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** అసెంబ్లీలో చోటు చేసుకున్న పరిణామాలు.. రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపాయి. వైసీపీకి చెంది న ఏడుగురు సభ్యులు దొంగచాటుగా వచ్చి.. అటెండెన్సు రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని.. ఇదేం పద్ధతని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిలదీశారు. ఒకరకంగా.. వారిని తిట్టిపోశారనే చెప్పాలి. ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు.. ప్రజలతో ఓటు వేయించుకున్నవారు..ఇలానేనా చేసేందని ప్రశ్నించారు. దొంగల్లా వచ్చి.. సంతకాలు పెట్టి పోతారా? అని నిలదీశారు. ఈ పరిణామం.. రోజు రోజంతా రాజకీయాలను వేడెక్కించింది. అంతేకాదు.. వైసీపీ సభ్యులపైనా విమర్శలు వచ్చేలా మిగతా 2

## ఐ ప్యాక్‌కి వైసీపీ టాటా చెప్పేసినట్లేనా ?




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇక ఎన్నికల్లో ఓటమి తరువాత కూడా వైసీపీ అధినాయకత్వం ఐ ప్యాక్ ని నమ్మింది. 2029 ఎన్నికల కోసం స్ట్రాటజీస్ రూపొందించాలని కూడా కోరింది. ఐ ప్యాక్ అన్న ఎన్నికల వ్యూహరచన వ్యవస్థ వైసీపీకి పనిచేస్తోంది. 2017 నుంచి దాదాపుగా ఎనిమిదేళ్ళ పాటు ఈ వ్యవస్థ వైసీపీని అట్టిపెట్టుకుని ఉంది. ఒక అద్భుత విజయం ఒక మిగతా 2

## వివేకా హత్య కేసు: పట్టువదలని వైఎస్ సునీత



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎలాగైనా సరే.. తన తండ్రి వైఎస్ వివేకా హత్య కేసును ఛేదించాలని కృతనిశ్చయంతో పోరాడుతోంది ఆయన కుమార్తె సునీత. ఇప్పటికే న్యాయ పోరాటం మొదలుపెట్టి.. ఇంటా బయటా కూడా కేసు విషయంలో యాక్టివ్ గా ముందుకెళుతోంది. కేసుకు సంబంధించిన ప్రతీ పరిణామాన్ని మీడియా ముందుకొచ్చి ఎలుగెత్తి మిగతా 2

## మైనర్ల జోలికొస్తే రౌడీషీట్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** 'మైనర్లపై ఎవరు నేరాలకు పాల్పడినా రౌడీషీట్ ఓపెన్ చేయండి. ఇటీవల గన్నవరంలో మైనర్‌పై రేప్ కేసులో 8మంది నిందితుల్లో ఐదుగురు రౌడీషీటర్లున్నారు. అటువంటి వారిపై ఉక్కుపాదం మోపండి' అని పోలీసులకు హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా మిగతా 2

## బీజేపీలో పదవుల గ్యారెంటీ ఆఫర్!




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో బీజేపీ స్పీడు పెంచాలని నిర్ణయించింది. కొత్త చేరికలపై ఫోకస్ చేయాలని రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేస్తోంది. కూటమిలో మిగిలిన పార్టీలకు దీటుగా కమలంలో కొత్త చేరికలు ఉండేలా ప్రణాళిక రచించాలని అవసరమైతే హైకమాండ్ పెద్దల దృష్టికి తేవాలని సూచిస్తోందని సమాచారం. ప్రస్తుతం టీడీపీ, జనసేనతోపాటు కూటమిగా అధికారంలో కొనసాగుతున్న బీజేపీ.. చేరికల విషయంలో ఆ రెండు మిగతా 2

## అత్యాచార ఘటనలో జడ్జి వ్యాఖ్యలు ఖండించిన మంత్రి!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** అత్యాచారయత్నం కేసు విచారణ సందర్భంగా అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామ్ మనోహర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై నెట్టింట తీవ్ర చర్చ నడుస్తోంది. ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించాలని అటు పలువురు సీనియర్ లాయర్లు, మహిళలు, నెటిజన్లు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమయంలో కేంద్రమంత్రి స్పందించారు. మైనర్ బాలిక వక్షోజాలు పట్టుకుని, ఆమె ఫ్యాంట్ నాడా కట్ చేసినంత మాత్రాన్న మిగతా 2

## విశాఖ ఉక్కుపై విడతల వారీ 'ఊగిసలాట'!




**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రుల హక్కుగా ఏర్పడిన విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు విడతల వారీగా చెబుతున్న సమాధానాలు.. ఇస్తున్న లీకులు.. అనేక సందేహాలను అలానే పెంచి పోషిస్తున్నాయి. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్‌గా పేర్కొనే.. విశాఖ ఉక్కు పరిశ్రమ వ్యవహారం 2021లో తొలిసారి కుదుపునకు గురైంది. దీనిలో ప్రభుత్వానికి ఉన్న వాటాలను.. అమ్మేస్తున్నామని పార్లమెంటులో ప్రకటించారు. ఇది రాజకీయంగానే కాకుండా.. ఉద్యోగుల పరంగా కూడా.. తీవ్ర వివాదానికి దారి తీసింది. కేంద్ర ఆర్థిక శాఖ నేతృత్వంలోని పెట్టుబడుల ఉపసంహరణ కమిటీ... విశాఖ ఉక్కు మిగతా 2



## పురందేశ్వరికి స్థాన చలనం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కీలక మార్పు? ఈ నేపథ్యంలోనే పురందేశ్వరికి ఢిల్లీలో పదవి ఖాయమన్నది రాష్ట్ర పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరికి స్థాన చలనం కలగనుందా? అంటే.. బీజేపీ వర్గాల నుంచి ఔననే సమాధానమే వస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో కేంద్రంలోని మంత్రివర్గంలోకి పురందేశ్వరికి మిగతా 2

## జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలులో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానం సాధించింది : కలెక్టర్



3

# ఎడిటర్ వాయిస్

## ఇజ్రాయిల్ మారణకాండ

2023 అక్టోబరు ఏడో తేదీన మొదలైన ఇజ్రాయిల్ దాడుల పర్వం అంతకంతకూ తీవ్రమై, జాతిహననమే లక్ష్యంగా సాగింది. 2025 జనవరిలో కాల్పుల విరమణ ఒప్పందం జరిగే సమయానికి దాదాపు 50 వేల ప్రాణాలను బలిగొంది. లక్షా 12 వేల మంది గాయపడ్డానికి కారణమైంది. దాడుల సమయంలో నెతన్యాహు ప్రభుత్వం అన్ని మానవీయ విలువలను, చట్ట నిర్దేశాలను కాలరాసింది. పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించుకుంటూ ప్రజలను గాజా ప్రాంతం వైపు తరుముతూ, అక్కడ కిక్కిరిసిన జనాలపై వైమానిక దాడులకు దిగింది. నివాస ప్రాంతాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, శరణార్థి శిబిరాలు, వివాహ ఊరేగింపులు, సహాయక కేంద్రాలూ ౫ా% ఇలా అన్నింటిపైనా బాంబుల వర్షం కురిపించి, పెద్ద సంఖ్యలో సామాన్యుల ప్రాణాలను పొట్టన పెట్టుకొంది. మృత్యువాత పడ్డ వారిలో మహిళలు, బాలలూ అధిక సంఖ్యలో ఉండటానికి నెతన్యాహు నిరంకుశ నెత్తుటి దాహమే కారణం. ఐక్యరాజ్య సమితి, అనేక దేశాలూ ఈ దుర్మార్గం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసినా, దాడులను నిలిపివేయాలని కోరినా ఇజ్రాయిల్ లక్ష్యపెట్టలేదు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధానికి తెర పడుతుందని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ౫ా% కొద్ది రోజులకే తన అసలు రూపం బయట పెట్టుకున్నాడు. పాలస్తీనాను విధ్వంసం చేసిన ఇజ్రాయిల్‌కు వంత పాడడం మొదలు పెట్టాడు. గాజా ప్రాంతాన్ని తాము స్వాధీనం చేసుకుంటామని, అక్కడి ప్రజలు ఇతర దేశాల రక్షణలోకి వెళ్లిపోవాలంటూ చేసిన సూచనను అరబ్ దేశాలు ముక్తకంఠంతో ఖండించాయి. హమాస్‌ను ఉద్దేశించి తాజాగా ట్రంప్ చేసిన హెచ్చరికలు శాంతిని నెలకొలిపే మధ్యవర్తిలా కాక దురాక్రమణదారు బెదిరింపుల్లా ఉన్నాయి. 'మీ దగ్గర ఉన్న బందీలందరినీ వెంటనే వదిలిపెట్టండి. లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయం'టూ నెతన్యాహు, ట్రంప్ ఒకే స్వరంతో బెదిరించటం కాల్పుల విరమణ ఒప్పందానికి విరుద్ధంగా ఉంది. ఇజ్రాయిల్ చెరశాలల్లో ఉన్న వేలాదిమంది పాలస్తీయన్లను విడుదల చేయటం, దానికి ప్రతిగా హమాస్ తన వద్ద ఉన్న బందీలను విడిచిపెట్టటం అనేది ఒప్పందంలో ఒక భాగం. దానికి కొనసాగింపుగా రెండో విడత చర్చలు కూడా జరపాల్సి ఉంది. కానీ, ఇజ్రాయిల్ అందుకు సిద్ధంగా లేదు. పాలస్తీనా భూభాగంలో తన బలగాలను కొనసాగిస్తూ, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ కవ్వింపు చర్యలకు దిగుతోంది. ఈ ఒప్పంద కాలంలోనే ఇజ్రాయిల్‌కు అమెరికా రూ.6.38 లక్షల కోట్ల విలువైన బాంబులు, క్షిపణులను విక్రయించే ఒప్పందం కుదిరింది. 20 లక్షల మంది పాలస్తీయన్లకు జోర్డాన్‌లో ప్రత్యామ్నాయ నివాసం కల్పించాలని ఆదేశ రాజును ట్రంప్ ఆదేశించాడు. చెప్పినట్టు చేయకపోతే తమ దేశం నుంచి సహాయం నిలిపివేస్తామని బెదిరించాడు. ఈ విధంగా పశ్చిమాసియాలో నిత్యం అశాంతిని రాజేయటానికి, ఉద్రిక్త పరిస్థితులు కొనటానికి అమెరికా ఆజ్యం పోస్తోంది. తాము చెప్పినట్టు వినాలని, లేకుంటే దాడులనో, సహాయ నిరాకరణనో ఎదుర్కోవల్సి ఉంటుందని నేరుగా బెదిరించటం సమస్యలను మరింత జటిలం చేస్తోంది.

తాజాగా ఇజ్రాయిల్ కిరాతకమైన వైమానిక దాడులకు దిగటం ద్వారా తాము రెండు విడత చర్చలకు సుముఖంగా లేమని సంకేతాలిచ్చింది. మార్చి 2 నుంచి గాజా ప్రజలకు తాగునీరు, తిండి, మందులు, ఇతర నిత్యావసర వస్తువులు అందకుండా చేసింది. ప్రజలను ఆకలితో, రోగాలతో అల్లాడేలా చేసి, ఆపై దాడులు చేసి, పాలస్తీనాను పూర్తిగా దురాక్రమణ చేయాలనేది నెతన్యాహు అమానుష వ్యూహంగా కనిపిస్తోంది. అమెరికా కనుసన్నల్లో జరుగుతున్న ఈ దారుణ మారణకాండకు నిరసిస్తూ అంతర్జాతీయ సమాజం గొంతెత్తాలి. దాడులను విరమించి, శాశ్వత శాంతి నెలకొనేలా చర్చల ప్రక్రియ ప్రారంభించాలని ఒత్తిడి చేయాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## ఆ హోటళ్లకు అనుమతులు రద్దు

కుటుంబసభ్యులతో కలిసి చంద్రబాబు అన్నప్రసాదాలు స్వీకరించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. "నా ప్ర?థమ ప్రాధాన్యం శ్రీవేంకటేశ్వరస్వామి. ఏడుకొండలు శ్రీవారి సొంతం. వీటిని అపవిత్రం చేయకూడదు, అందువల్లే గత ప్రభుత్వంలో ముంతాజ్, ఏఆర్‌కే, దేవ్‌లోక్‌కు ఏడుకొండలకు అనుకుని ఉన్న ప్రాంతంలో ఇచ్చిన 35.32 ఎకరాల స్థలాన్ని రద్దు చేస్తున్నాం." అని చంద్రబాబు వెల్లడించారు.

వివిధ ప్రాంతాల్లో హోటళ్లు కడుతున్న ఒబెరాయ్ సంస్థ, అలిపిరిలో తమ హోటల్ పేరు మారుస్తామని, శాకాహారం మాత్రమే పెడతామని చెప్పినప్పటికీ ఏడుకొండలు ప్రాంతంలో ప్రైవేట్ వ్యక్తులు ఉండకూడదని తేల్చిచెప్పామన్నారు. అవసరమైతే రోడ్డుకు అవతలి వైపు నిర్మించుకోవాలని సూచించానని చెప్పారు. ఏపీ టూరిజం పరిధిలోని స్థలాన్ని కూడా టీటీడీకే అప్పజెప్పేలా చర్యలు తీసుకునే ఆలోచన చేస్తున్నామన్నారు. "అమరావతిలో ఇటీవల జరిగిన శ్రీవారి కల్యాణం రాజధానికి నూతన శోభను తెచ్చింది. ఈ సందర్భంగా నేను నూతన సంకల్పం చేశాను. చాలా గ్రామాల్లో ఆలయాలు లేవు. వాటి నిర్మాణం కోసం నూతన ట్రస్టును ఏర్పాటు చేస్తాం. శ్రీవాణిట్రస్టుకు వచ్చే నిధులను కూడా ఈ నూతన ట్రస్టులో పెడతాం. ప్రస్తుతానికి ఈ ట్రస్టుకు 'శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల నిర్మాణ నిధి' అనే పేరును అనుకుంటున్నాం. త్వరలోనే టీటీడీ ఓ మంచి పేరు నిర్ణయిస్తుంది." అని చంద్రబాబు తెలిపారు. హథిరాంజీమఠం భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆలయాల నిర్వహణలో స్థానిక భక్తుల భాగస్వామ్యం పెంచుతామని తెలిపారు. టీటీడీ తరహాలో మిగిలిన ఆలయాలకు స్వయంప్రతిపత్తి కల్పిస్తారా అన్న ప్రశ్నకు బదులిస్తూ.. రాష్ట్రంలో అద్భుత టెంపుల్ ఎకో సిస్టమ్ ఉందని తెలిపారు. " రూ.20 కోట్ల నుంచి రూ.వంద కోట్ల వరకు రెవెన్యూ వచ్చే ఆలయాలు ఏడు, రూ.ఐదు కోట్లపైబడి ఆలయాలు వచ్చేవి 13 ఉన్నాయి. రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేసి టూరిస్టులకు అనుకూలంగా మలుస్తాం." అని చంద్రబాబు తెలిపారు. శ్రీవారి ఆలయాల్లో పనిచేసే వ్యక్తులు హిందువులే అయి ఉండాలని స్పష్టం చేశారు.

**అరెస్టు చేయిస్తానని చెప్పా :** గతంలో అధికారులు తన వద్దకు వచ్చి తిరుమలలో నీళ్లు లేని కారణంగా, మూడు నెలల పాటు ఆలయాన్ని మూసివేయాలని కోరారని చంద్రబాబు గుర్తుచేశారు. "వాళ్లను గట్టిగా హెచ్చరించా. 90నుంచి 95 రోజుల్లో కల్యాణి డ్యాం నుంచి తిరుమలకు నీళ్లు తీసుకువచ్చేలా పైప్‌లైన్ ఏర్పాటుచేయండి. లేకుంటే అరెస్ట్ చేయిస్తానని వార్నింగ్ ఇచ్చాను." అని తెలిపారు. అంతకుముందు.. చంద్రబాబు కుటుంబసభ్యులకు మహాద్వారం వద్ద టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఆలయ అర్చక బృందం ఇస్తికఫాల్ స్వాగతం పలికారు.

## 50% పచ్చదనం లక్ష్యం

50 నగర వనాలు ఏర్పాటు చేయగా, 2024-25లో మరో 11 మంజూరయ్యాయని, అదనంగా మరో 12 నగర వనాల ఏర్పాటు ప్రతిపాదన పరిశీలనలో ఉందని చెప్పారు. అటవీకరణ, జీవ వైవిధ్య పరిరక్షణను ప్రోత్సహించేలా పట్టణ ప్రాంతాల్లో నగరవాసులకు ఈ వనాలు సహజ అనుభవాన్ని అందిస్తాయన్నారు. ఈ హరిత చొరవను మరింత విస్తరిస్తూ, పిఠాపురంలో కూడా ఒక నగర వనాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ సమతుల్యతకు అటవీ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసించారు.

రాష్ట్రంలో 76 పులులు ఉన్నట్లు నివేదిక

కార్యక్రమంలో నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ కోసం పులులు, ఆహారం, ఇతర క్షీరదాల స్థితిపై 2024 వార్షిక నివేదికను విడుదల చేశారు. ఈ నివేదిక ప్రకారం పులుల సంఖ్యలో గణనీయమైన పెరుగుదలను సూచించగా, ప్రస్తుతం పిల్లలు మినహా 76 పులులు ఉన్నట్లు నిర్ధారించారు. అడవుల్ని, వన్య ప్రాణుల్ని కాపాడితే.. భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని అటవీ ముఖ్య దళాధికారి ఏకే నాయక్ అన్నారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అటవీశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులారా జరభద్రం !

వైపు ఉసిగొల్పుతున్నారు అనే విషయాలు దాదాపు బహిరంగ రహస్యాలనే చెప్పాలి. ఈ సమయంలో ఆ ఆలోచన చేసే దేశాలకు, ఉగ్రవాదులకు బిగ్ అలర్ట్ ఒకటి తెరపైకి వచ్చింది! ఇందులో భాగంగా.. భారత్ ఓ పెద్ద అడుగు వేసింది. అవును... సరిహద్దు వెంబడి కూర్చున్న ఉగ్రవాదులను, శత్రువులను ఎదుర్కోవడానికి భారత రక్షణ మంత్రిత్వ శాఖ మరో పెద్ద అడుగు వేసింది. ఇందులో భాగంగా... రూ.54,000 కోట్ల విలువైన సైనిక ఆధునీకరణ ప్రణాళికలను మంత్రిత్వ శాఖ ఆమోదించింది. వీటిలో బ్రహ్మోస్ క్షిపణి నుంచి టార్పెడోల వరకు ఉన్నట్లు చెబుతున్నారు. జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం... బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిని భారత్, రష్యా సహకారంతో అభివృద్ధి చేశారు. ఇది భారత అమ్ములపొదిలో ఆసక్తికర ఆయుధంగా మారిందని అంటున్నారు. ఈ క్షిపణి కోసం అదనంగా మరో రూ.20,000 కోట్లు కేటాయించడానికి డీఏసీ ఆమోదం తెలిపిందని తెలుస్తోంది. ఫలితంగా ఇప్పుడున్న దీని పరిధి 290 కి.మీ నుంచి 450 కి.మీ పెంచారన్ని తెలుస్తోంది.

## బాబే మరో 15 ఏళ్ళు

బడ్జెట్ సెషన్ ముగింపు సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కల్చరల్ ఈవెంట్ లో పవన్ మాట్లాడారు. సందర్భం కాకపోయినా ఆయన ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. ఇటీవల కాలంలో జనసేన టీడీపీల మధ్య గ్యాప్ ఒకటి ఏర్పడింది అన్న దాని మీద సోషల్ మీడియాలో సాగుతున్న డైలాగ్ వార్ నిదర్శనం. దానిని ఆయన చెక్ పెడుతూ చేసిన ప్రకటనగానే దీనిని చూడాలని అంటున్నారు. నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టామని పవన్ అనడం వెనక అంతరార్థం ఏమో కానీ తెలుగు తమ్ముళ్ళు భగ్గుమన్నారు. సోషల్ మీడియాలో ఈ రోజుకీ ఆ అగ్గి అలాగే ఉంది. దాంతో పవన్ ఎంతో వ్యూహాత్మకంగా మరో 15 ఏళ్ళు బాబే సీఎం అని ప్రకటించారని అంటున్నారు. అంతే కాదు బాబు వద్ద తాను ఎంతో నేర్చుకోవాల్సి ఉందని కూడా అన్నారు. బాబు దగ్గర పనిచేసేనుదుకు తాను ఎంతో ఆసక్తిని చూపిస్తున్నాను అని అన్నారు. కేంద్రంలో వరసగా నరేంద్ర మోడీ గెలిచినట్లుగా ఏపీకి బాబు 15 ఏళ్ళ పాటు సీఎం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఏపీ గత వైసీపీ ఏలుబడిలో దారుణంగా దెబ్బ తిందని అలాంటి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలీ అంటే కచ్చితంగా బాబు సీఎం గా ఉండాలని ఆయన అనుభవాన్ని రాష్ట్రం పూర్తి స్థాయిలో వాడుకోవాల్సి ఉందని పవన్ అన్నారు. ఈ విధంగా పవన్ చేసిన ప్రకటనతో జనసేన టీడీపీల మధ్య గ్యాప్ అయితే తగ్గిపోతోంది అని అంటున్నారు. అంతే కాదు తెలుగు తమ్ముళ్ళు అంతా ఫుల్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారని అంటున్నారు. అదే సమయంలో వైసీపీకి పవన్ వ్యూహాత్మకంగా చేసిన ఈ ప్రకటన షాకింగ్ గానే ఉంటుంది అని అంటున్నారు. కూటమిలో విభేదాలు వచ్చినా లేక వేరుగా పోటీకి దిగినా అపుడు వైసీపీకే చాన్స్ ఉంటుంది. 2014 నుంచి 2019 మధ్యలో అదే జరిగింది. అందుకే మరోసారి అలాంటి సీన్ రిపీట్ కావాలని వైసీపీ కోరుకుంటోంది. దాంతో పవన్ మీ ఆటలు సాగవు, ఎప్పటికీ ఏపీలో కూటమినే అధికారంలో ఉంటుందని చెప్పగలిగారు అని అంటున్నారు. ఇలా పవన్ చేసిన ఒక ప్రకటనతో అన్ని రకాలుగానూ జవాబు చెప్పినట్లు అయింది అని అంటున్నారు. అయితే ఈ ప్రకటన జనసేనకు మాత్రం షాక్ గానే ఉంది అన్నది మరో వైపు వినిపిస్తోంది.

## పోసానికి బెయిల్ మంజూరు

మరోకేసులో అరెస్ట్ చేసి, రిమాండ్ కోరే అవకాశం ఉందా అనే చర్చా అప్పుడే మొదలైంది. దీంతో... వాట్ నెక్స్ట్ అనేది ఆసక్తిగా మారింది. అవును... చంద్రబాబు, పవన్ లపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు మార్ఫింగ్ చిత్రాలను విలేకరుల సమావేశంలో ప్రదర్శించారని సీఐడీ పోలీసులు పోసానిపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. గుంటూరు జిల్లాకు చెందిన టీడీపీ నేత ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు పోసానిపై కేసు నమోదు చేసి.. పీటీ వారెంట్ పై కర్నూలు నుంచి గుంటూరు తీసుకొచ్చారు. వాస్తవానికి.. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, లోకేష్ లతో పాటు వారి కుటుంబ సభ్యులపైనా అనుచిత వ్యాఖ్యలు చేశారని.. సినీరంగంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారనే ఫిర్యాదులతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్స్ లో పోసాని కృష్ణమురళిపై సుమారు 17 కేసులు నమోదైన సంగతి తెలిసిందే! అయితే... దాదాపు అన్ని కేసుల్లోనూ బెయిల్ వచ్చింది, ఇకపై ఆయన బయటకు వచ్చే అవకాశం ఉందనే చర్చ తెరపైకి వచ్చిన నేపథ్యంలో... సీఐడీ ఎంట్రీ ఇచ్చిందని చెబుతున్నారు.

## హైకోర్టు కెక్కిన యాంకర్ శ్యామల

ఆశ్రయించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినందుకు ఆమెపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. హైకోర్టు ఈరోజు ఆమె పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. గేమింగ్, ఐటీ చట్టాలను ఉల్లంఘించే బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినందుకు పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన కేసులో శ్యామలతో పాటు మరో 10 మంది ప్రముఖులు కూడా ఉన్నారు. శ్యామల Andhra365 అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసినట్లు సమాచారం. ఈ కేసులో ఉన్న టీవీ యాంకర్ విష్ణుప్రియ , సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ రీతూ చౌదరిలను గురువారం పంజాగుట్ట పోలీసులు చాలాసేపు విచారించారు.

## సభ్యులపై సంతకాల ఆరోపణ

చేసింది. కాగా.. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అభ్యర్థి.. సభకు రాకపోయినా లిఖిత పూర్వకంగా ప్రశ్నలు అడిగే అవకాశం రాజ్యాంగమే కల్పించిందని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని పలు సెక్షన్లు.. అత్యవసర పరిస్థితిలో సభ్యుడు సభకు హాజరుకాలేకపోయినప్పుడు.. సభలో లిఖిత పూర్వక ప్రశ్నలు అడగొచ్చన్నది వారి వాదన. పార్లమెంటులోనూ ఇదే సంప్రదాయం కొనసాగుతోందని అంటున్నారు. మాజీ ప్రదాని దేవెగౌడ .. తరపున రోజూ.. రాజ్యసభలో ఏదో ఒక ప్రశ్న వస్తోందని.. కానీ, ఆయన మాత్రం పెద్దల సభకు రావడం లేదని కొంద రు అంటున్నారు.

## ఐ ప్యాక్‌కి వైసీపీ టాటా చెప్పేసినట్లేనా ?

ఘోర పరాజయం వైసీపీకి ఐ ప్యాక్ వల్ల లభిచాయి. అద్భుతం విజయం లభించినపుడు ఐ ప్యాక్ వెంట ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఉన్నారు. అందువల్లనే 2019 ఎన్నికల్లో వైసీపీకి 151 సీట్లు దక్కాయి. కానీ 2019 తరువాత పీకే తప్పుకున్నారు. ఐ ప్యాక్ బాధ్యతలను రిషి రాజ్ సింగ్ తీసుకున్నారు. ఆయన నాయకత్వంలోనే అయిదేళ్ళ పాటు వైసీపీకి ఐ ప్యాక్ పనిచేసింది. అయితే ఫలితం ఎంత దారుణంగా వచ్చిందో అందరూ చూశారు. గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ ని పట్టుకోవడంలో ఐ ప్యాక్ విఫలం అయింది అని ఫలితాలు రుజువు చేశాయి. వైసీపీకి ఎదురులేదు తిరుగులేదంటూ నివేదికలు ఇవ్వడంతోనే అధినాయకత్వం అప్రమత్తం కాకుండా ధీమాకు పోయిందని ఫలితంగా దారుణ పరాజయం మూటకట్టుకుందని అంటున్నారు. ఇక ఎన్నికల్లో ఓటమి తరువాత కూడా వైసీపీ అధినాయకత్వం ఐ ప్యాక్ ని నమ్మింది. 2029 ఎన్నికల కోసం స్ట్రాటజీస్ రూపొందించాలని కూడా కోరింది. దాంతో ఒప్పందాలను మరోసారి పొడిగించారని అంటున్నారు. అయితే ఐ ప్యాక్ వల్ల మేలు లేదని ఇబ్బందులే అని పార్టీ వర్గాల భావనగా ఉంది. కానీ హైకమాండ్ పూర్తి విశ్వాసం ఉంచి ఐ ప్యాక్ సేవలని కంటిన్యూ చేసింది.

## పట్టువదలని వైఎస్ సునీత

చాటుతోంది. తాజాగా హైకోర్టుకెక్కి మరో సంచలనానికి తెరతీసింది. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. 2019 మార్చి 14న జరిగిన ఈ హత్య కేసు విచారణను వేగవంతం చేయాలని కోరుతూ ఆయన కుమార్తె సునీత తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తన తండ్రిని చంపిన వారికి శిక్ష పడాలని ఆరేళ్లుగా న్యాయ పోరాటం చేస్తున్న సునీత, గతంలో సుప్రీం కోర్టు, సీబీఐ కోర్టుల తలుపులు తట్టారు. ప్రస్తుతం సీబీఐ కోర్టులో కొనసాగుతున్న ఈ కేసు విచారణను ఆరు నెలల్లోగా పూర్తి చేసేలా ఆదేశించాలని ఆమె హైకోర్టును అభ్యర్థించారు.

## బీజేపీలో పదవుల గ్యారెంటీ ఆఫర్!

పార్టీలకన్నా వెనకబడుతోందని అధిష్టానం గుర్తించింది. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఇదే సరైన సమయంగా భావిస్తున్న బీజేపీ.. వైసీపీ నేతలను ఆకర్షించాలని ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. కేంద్రంలో 11 ఏళ్లుగా అధికారంలో కొనసాగుతున్నా, ఏపీలో 2014-18 మధ్య అధికారం, ఇప్పుడు మళ్లీ సర్కారులో భాగస్వామ్యం ఉన్నా బీజేపీ మాత్రం ఏపీలో పట్టు సాధించలేకపోతుందనే అభిప్రాయం ఉంది. ప్రస్తుతం ఆ పార్టీకి 8 మంది శాసనసభ్యులు, ముగ్గురు పార్లమెంటు సభ్యులు ఉన్నారు. అయితే పొత్తు లేకుండా విడిగా పోటీ చేస్తే ఇందులో ఒక్కస్థానంలో గెలుపు కూడా డౌటేనంటున్నారు. ఈ పరిస్థితి భవిష్యత్తులో తలెత్తకూడదంటే ఇప్పుడు క్షేత్రస్థాయి నుంచి పార్టీని నిర్మించుకోవాలని కమలనాథులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఏపీలో అధ్యక్షురాలు పురందేశ్వరి రూపంలో సమర్థనాయకత్వం ఉందని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నారు. అయితే ఆమెకు ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ లేకపోవడం మైనస్ గా భావిస్తున్నారు. బీజేపీ మార్కు రాజకీయం చేయడంలో పురందేశ్వరి కాస్త తడబాటు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయం ఉంది. అందుకే మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు వెతికి మరీ ఎమ్మెల్సీ చేశారంటున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం వ్యాప్తి చేసి పార్టీ సిద్ధాంతాల మేరకు ఏపీలో విస్తరణకు అడుగులు వేయాలని కమలం పెద్దలు స్కెచ్ వేస్తున్నారు. అందుకే పురందేశ్వరికి తోడుగా ఆర్ఎస్ఎస్ నేతలనూ రంగంలోకి దింపాలని చూస్తున్నారని అంటున్నారు. రాష్ట్రంలో బీజేపీని విస్తరించాలంటే ఇదే తగిన సమయంగా ఆ పార్టీ పెద్దలు భావిస్తున్నట్లు చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉండటంతో ఇతర పార్టీల నుంచి నేతలను ఆకర్షించాలని చూస్తున్నారంటున్నారు. ఏపీలో ప్రస్తుతం టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు బలమైన స్థానంలో ఉన్నాయి.

## అత్యాచార ఘటనలో జడ్జి వ్యాఖ్యలు

అత్యాచారయత్నం చేసినట్లు కాదన్నట్లుగా అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి. దీనిపై కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణాదేవి స్పందించారు. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా... ఈ తీర్పు ఏమాత్రం సమ్మతం కాదని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాన్ని పరిశీలించాలని సుప్రీంకోర్టును కోరారు. ఇటువంటి తీర్పులతో సమాజంలో తప్పుడు సంకేతాలు, సందేశాలు వెళ్లే అవకాశం ఉందని అన్నారు. కాగా... 2021 నవంబర్ లో ఉత్తర్ ప్రదేశ్ లోని కాస్ గంజ్ ప్రాంతానికి చెందిన 11 ఏళ్ల మైనర్ బాలిక తన తల్లితో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి నడుస్తూ వెళ్తోంది. ఈ సమయంలో అటువైపు బండిపై వస్తున్న అదే గ్రామానికి చెందిన పవన్, ఆకాష్.. ఆమెను గ్రామంలో వదిలిపెడతామని చెప్పి బండి ఎక్కించుకున్నారు. మార్గమధ్యలో ఆమెను కిందకు దింపి.. ఆ చిన్నారి వక్షోజాలు పట్టుకుని.. కల్వర్టు కిందకు లాక్కెళ్లే ప్రయత్నం చేశారు! ఇదే సమయంలో ఆమె పైజామా నాడాలు కట్ చేసి ఫ్యాంటు కిందకు లాగే ప్రయత్నం చేశారు! ఈ సమయంలో బాలిక హాహాకారాలు విన్న స్థానికులు అక్కడకు చేరుకున్నారు. దీంతో.. ఆ యువకులు ఇద్దరూ అక్కడ నుంచి పారిపోయారు. దీంతో.. విషయం తెలుసుకొన్న బాలిక తల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి నిందితులపై కేసు పెట్టారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఈ సందర్భంగా.. జస్టిస్ రామ్ మనోహర్ నారయాణ్ మిశ్రా స్పందిస్తూ... నిందితులపై మోపబడిన ఆరోపణలు, కేసు వాస్తవాలు, ఈ కేసులో అత్యాచారయత్న నేరంగా పరిగణించబడవని అన్నారు. బాలికపై అత్యాచారయత్నం చేయాలని ప్రయత్నించడానికి, నేరం చేయడానికి వ్యత్యాసం ఉంటుందని వివరించారు. బాధితురాలి వక్షోజాలు తాకారు, పైజామా నాడాలు కట్ చేసి, ఆమెను కల్వర్టు కిందకు లాగేందుకు ప్రయత్నించారే తప్ప.. ఆమెపై వారు అత్యాచారం చేసేందుకు ప్రయత్నించారని చెప్పే సాక్ష్యాలు లేవని అన్నారు! దీంతో.. ఈ వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి!

## విడతల వారీ 'ఊగిసలాట'!

పరిశ్రమకు సంబంధించి పూర్తిస్థాయిలో పెట్టుబడుల ఉపసంహరణ చేయాలని సూచించిందని ఆనాడు కేంద్ర ఆర్థిక మంత్రి గా ఉన్న నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అయితే.. దీనిని ప్రైవేటీకరించవద్దంటూ.. అప్పటి సీఎం జగన్.. లేఖలు సంధించారు. ఇక, ఉద్యోగులు ఉద్యమబాట పట్టారు. నిరసనలు, ధర్నాల పేరుతో కొంత ఉద్యమం కూడా సాగింది. ఇక, అప్పట్లోనే కేంద్రం.. దీనిని ప్రైవేటీకరించి తీరుతామని చెప్పింది. నష్టాలు-కష్టాలు భరించలేని స్థాయి లో ఉన్నాయని స్పష్టం చేసింది. సొంతగా బొగ్గు గనులు కేటాయించని కారణంగానే విశాఖ ఉక్కు ఇబ్బం దుల్లో ఉందన్న కార్మికుల ఆవేదన కొనసాగింది తప్ప.. ఎక్కడా బ్రేకులు పడలేదు. కట్ చేస్తే.. ఇప్పుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం తలకో మాట చెబుతోంది. గత రెండు నెలల కిందట రూ.11,400 కోట్లను కేటాయించి.. ఉక్కు పరిశ్రమను గాడిలో పెట్టేందుకు సమ్మతిస్తున్నట్టు పేర్కొంది. ఇదే సమయంలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామి సైతం విశాఖలో పర్యటించి.. ఫ్యాక్టరీని ప్రైవేటీకరించ బోమన్నారు. కానీ.. మరోవైపు.. పార్లమెంటులో మాత్రం.. పెట్టుబడుల ఉపసంహరణ విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి మార్పు లేదని ఆర్థిక శాఖ చెబుతోంది. తాజాగా బుధ, గురువారాల్లో పార్లమెంటు సభ్యులు సంధించిన ప్రశ్నలకు ఆర్థిక శాఖ ఈ సమాధానమే చెప్పడం గమనార్హం. 2021లో పెట్టుబడుల ఉపసంహరణలపై నియమించిన కమిటీ విశాఖ ఉక్కు విషయంలో చేసిన సూచనల విషయంలో ఎలాంటి మార్పు లేదు. అని కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. దీంతో అటు కార్మిక సంఘాలు.. ఇటు రాజకీయ వర్గాలు కూడా.. తర్జన భర్జన పడుతున్నాయి. మరోవైపు.. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ పెండింగులో ఉంది. ఈ పరిణామాలతో విశాఖ ఉక్కు పరిస్థితి ఏంటన్నది చర్చగా మారుతుండడం గమనార్హం.

## పురందేశ్వరికి స్థాన చలనం

అవకాశం కల్పించనున్నట్టు సమాచారం. ప్రస్తుతం మోడీ మంత్రి వర్గంలో కమ్మలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న చర్చ గత కొన్నాళ్లుగా ఉంది. తద్వారా.. ఆసామాజిక వర్గాన్ని ఆకర్షించాలన్నది కమల నాథుల ప్రయత్నంగా ఉంది. ఈ నేపథ్యంలోనే పురందేశ్వరికి ఢిల్లీలో పదవి ఖాయమన్నది రాష్ట్ర పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. దీంతో ప్రస్తుతం ఆమె చూస్తున్న ఏపీ బీజేపీ చీఫ్ పదవి ఖాళీ కానుంది. వాస్తవానికి రెండేళ్లపైగానే పురందేశ్వరి ఈ పదవిలో ఉన్నారు. నిబంధనల మేరకు.. ఇప్పుడు ఆ పదవిని మార్చే దిశగా అడుగులు పడుతు న్నాయి. దీంతో ఏపీ చీఫ్ పదవి కోసం సామాజిక వర్గాల వారీగా నాయకులు కర్చీఫ్‌లు వేసేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికి వరకు ప్రాతినిధ్యం వహించిన కోస్తా జిల్లాల నుంచి కాకుండా.. రాయలసీమ లేక ఉత్తరాంధ్ర నాయకులకు అవకాశం ఇవ్వాలని పార్టీలో బలంగా వినిపిస్తున్న డిమాండ్. ఇదేసమయంలో సామాజిక వర్గాల వారీగా కూడా బలమైన కసరత్తే జరుగుతోంది. రాయలసీమలో బలిజ సామాజిక వర్గం నుంచి కోలా ఆనంద్, రెడ్డి సామాజిక వర్గం నుంచి చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డి(జమ్మలమడుగు ఎమ్మెల్యే)లు బలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఉత్తరాంధ్ర బీసీ నేత, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ పేరుకూడా పరిశీలనలో ఉన్నట్టు పార్టీ అంతర్గత సమాచారం. ఇవన్నీ కాదని... ఆర్థిక పరిపుష్ఠి ఉన్న విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే కమ్మ వర్గానికి చెందిన సుజనా చౌదరి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ లలో ఒకరికి ఈసారి అవకాశం రావచ్చని మరో వాదన కూడా హల్చల్ చేస్తోంది. మరోవైపు.. ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం ఉండడంతోపాటు రాష్ట్ర, కేంద్ర స్థాయి బీజేపీలో అత్యంత ప్రభావశీలి అయిన సోము వీర్రాజు కూడా.. తన ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గతంలో ఈయన ఒకసారి ఏపీ బీజేపీకి చీఫ్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే.

## మైనర్ల జోలికొస్తే రౌడీషీట్

ఇతర పోలీసు ఉన్నతాధికారులతో మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో శుక్రవారం హోంమంత్రి సమీక్షించారు. మహిళలపై నేరాల తీరుతెన్నులు, కట్టడిపై జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించారు. అటువంటి వారిపై ఉక్కుపాదం మోపండి' అని పోలీసులకు హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఇతర పోలీసు ఉన్నతాధికారులతో మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో శుక్రవారం హోంమంత్రి సమీక్షించారు. మహిళలపై నేరాల కట్టడికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. సైబర్ నేరాల కట్టడికి అధునాతన టూల్స్ పయోగిస్తే.. ఈ సమస్యకు ఏపీ పోలీసు శాఖ నుంచే మెరుగైన పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. శాంతిభద్రతల ఏడీజీ మధుసూదన్ రెడ్డితోపాటు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం
మార్చి/22/2025




www.viswamvoice.com

## జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలులో

# రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానం సాధించింది : కలెక్టర్





**అమలాపురం జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయ తారకమైన ప్రయోజనాలే లక్ష్యంగా పల్లెకు ఊపిరి పోసిన పథకంగా విరాజిల్లుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (నరేగా) పథకం అమ లులో భాగంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఈ ఆర్థిక సంవత్స రంలో 57 లక్షలు పనిది నాలకు గాను 56 లక్షలు పని దినాల కల్పన సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ లు అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాబోయే ఆర్థిక సంవత్సరంలో చిన్న, సన్నకారు రైతులకు చెందిన లక్ష ఎకరాల్లో పండ్ల తోటల పెంచడానికి ప్రణాళికలు సిద్ధం, పంట సేద్యపు నీటి కుంటలు నిర్మాణం, కొండపల్లి హస్త కళాకారులకు ముడి సరుకు లభ్యత ఏటి కొప్పాక హస్త కళాకారులకు కావలసిన ముడి సరుకు లభ్యత బొబ్బిలి వీణల తయారీకి పనస మొక్కలు పెంచడానికి చర్యలు వంటి అంశాలు, పల్లె పండగ పనులైన గోకులాలు, సిసి రోడ్లు నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో రోజువారి సగటు వేతనాన్ని రూ.291.21 చెల్లిస్తూ జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పల్లె పండగలో 896 గోకులాలు మంజూరు చేయగా వీటిలో 720 గోకులాలు నిర్మాణాలు పూర్తి అయ్యాయని మిగిలినవి పురోగతిలో ఉన్నాయని వీటిని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా 118 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు మంజూరు చేయగా వీటిలో 84 కిలోమీటర్లు అంతర్గత సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిందని మిగిలిన వాటిని ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉపాధిహామీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయటంతో పాటు కూలీల రోజువారీ వేతనాన్ని 300 వరకు ఇచ్చేందుకు పాటుపడాలన్నారు. ఈ విభాగం బోగస్ మస్టర్లకు అడ్డుకట్ట వేయటంతోపాటు, పని వేళల్లో మార్పులు చేస్తూ కూలీలకు గిట్టుబాటు వేతనం అందించాలని సూచించారు. ఎండా కాలం నేపథ్యంలో పని క్షేత్రాలలో నీడ వరకు షెడ్లు ఏర్పాటు చేయాలని సురక్షిత త్రాగునీటిని సరఫరా చేయడంతో పాటు ఆరోగ్య సురక్ష సేవలైన ప్రాథమిక చికిత్స మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. వేతన మోనిటరింగ్ కమిటీతో పాటుగా మూడు అంచెల తనిఖీ వ్యవస్థను ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. ఉద్యోగులు అవినీతికి పాల్పడితే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో బహుళ ప్రయోజనాలు ఓనగూరే విధంగా నరేగా అనుసంధానంతో వేతన కాంపోనెంట్, మెటీరియల్ కాంపోనెంట్ పనులు ప్రతిపాదిస్తూ గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలన్నారు. సేద్యపు నీటి కుంటల ద్వారా నీటి ఎద్దడి తగ్గటంతోపాటు, భూగర్భజలాలు బాగా పెరుగుతాయని, నీటి కుంటల్లో చేపలను




పెంచటం వల్ల వివిధ ఉపయోగాలు ఉన్నాయన్నారు. వర్షపు నీటి బొట్టును వడిసి పట్టి సాగునీటి ఎద్దడి నివారణ కోసం చేపట్టిన సేద్యపు కుంటలు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. వ్యవసాయ అవసరాలకు ఈ కుంటలను వినియోగించుకుంటూనే వీటిలో చేపల పెంపకం ద్వారా అదనపు అదాయాన్ని సమకూర్చుకునేలాసాగు విధానంలో వినూత్న ఓరవడికి శ్రీకారం చుట్టి సేద్యపు కుంటల్లో చేపల సాగుకు వినియోగించుకుంటున్నారన్నారు. పంట కుంటల ద్వారా అదనపు అదాయాన్ని పొందుతున్న రైతులను చూసిన ఇతర రైతులు సైతం తమ పొలాల్లో పంటకుంటలు తవ్వుకునేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. నీటి కుంటల్లో చేపలు పెంచటం వల్ల, ఆ నీటిని పంట పొలాలకు అందించటం ద్వారా పంట దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ విధానం వల్ల భవిష్యత్తులో రైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఎస్ మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ ఈ పి రామకృష్ణారెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

## 'కస్తూర్బా గాంధీలో' ఆరో తరగతికి ప్రవేశ ఆహ్వానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ, 11 వ తరగతుల్లోనికి ప్రవేశాలకు బాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ బీరా బాలామణి కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ విద్యా సంస్థలో ఆరో తరగతిలోనికి 40 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 40 సీట్లు మాత్రమే ప్రవేశానికి ఖాళీలు ఉన్నాయని ఆమె వెల్లడించారు. ఈ ప్రవేశాలకు అనాధలు, బడి బయట పిల్లలు, పేదలు, మధ్యలో బడి మానివేసిన వారు, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ వర్గాలకు చెందిన, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల బాలికలు మాత్రమే దీనికి అర్హులని ఆమె వివరించారు. 7 నుంచి 10 తరగతుల వరకూ ఖాళీలు లేవని ఆమె స్పష్టం చేసారు. ఆసక్తి గల విద్యార్థినిలు మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వ తేదీలోగా https://apky bv. apcfss అంతర్జాల చిరునామాలో దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థినిలకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందజేస్తామని, ఏమైనా సమస్యలు, సందేహాల నివృత్తికి 9618146624 , 7288046339, 8106870221 చరవాణీ సంఖ్యల్లో సంప్రదించాలని ఆమె కోరారు. కేవలం అంతర్జాలంలో మాత్రమే నమోదు చేసుకున్న దరఖాస్తులను మాత్రమే ప్రవేశాల కొరకు పరిగణిస్తామని, ఎంపికైన అభ్యర్థుల వివరాలను మా పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చని శంఖవరం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ ప్రిన్సిపాల్ బీరా బాలామణి కుమారి ఆ ప్రకటనలో వివరించారు.

## ఎస్సీ వర్గీకరణ అంతం.. మాలల పంతం...!?



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిత్వ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేసిన ఎస్సీ వర్గీకరణపై మాల సామాజిక వర్గీయుల్లో అసంతృప్తి జ్వాలలు ఉవ్వెత్తున ఎగసిపడు తున్నాయి. మాల మాదిగలను విభజించి పరిపాలించాలని కుట్ర పన్నుతూ రిజర్వేషన్ ఫలాలను దూరం చేయాలనే ఉద్దేశంతోనే ఎస్సీ వర్గీకరణకు నాంది పలికారని మాల సామాజిక వర్గీయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రమైన శంఖవరం స్థానిక జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో వర్గీకరణ అంతం... మాలల పంతం.... మాకొద్దు.. మాకొద్దు... ఎస్సీ వర్గీకరణ మాకొద్దు.. అంటూ శుక్రవారం నిరసన, ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు. స్థానిక అంబేద్కర్ నగర్ లోని భారతరత్న భీమా రావ్ రామ్ జీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నినదిస్తూ స్థానిక తాహసిల్దార్ కార్యాలయం వరకూ ప్లకార్డులను చేతబూని జనప్రదర్శన నిర్వహించారు. అక్కడ కూడా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తాహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై మండుటెం కొద్దిసేపు బైఠాయించారు. ఎస్సీ వర్గీకరణకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నినాదాలు చేశారు. అనంతరం ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని తాహసిల్దారు అల్లాడి తాతారావుకు సమర్పించారు. తమ విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమ కారులను ఉద్దేశించి దళిత ప్రజా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గ బహుజన పార్టీ అధ్యక్షులు గునపర్తి అపురూప్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభ సమావేశంలో ప్రవేశ పెట్టి ఆమోదించి నేపథ్యంలో మాలలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు. ఒక తల్లి కడుపున పుట్టిన అన్న దమ్ముల వలె ఉన్న మాల, మాదిగల మధ్య ప్రభుత్వం చిచ్చు పెట్టి విడగొట్టి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచిందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ జరిగినంత మాత్రాన మాదిగలు రాజ్యాంగ ఫలాలను పొందలేరని, మాదిగలకు వాసన చూపించి అగ్రకులస్తులే దోచేస్తారని అన్నారు. వర్గీకరణ ఆమోదిస్తూ మాలలకు అన్యాయం చేసిన కూటమి ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో మనుగడ సాధించలేదని, కూటమి పార్టీలకు మాలలు తగిన విధంగా బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ప్రత్తిపాడు నియోజకవర్గ బిఎస్పి ఉపాధ్యక్షులు కొంగు రమేష్, కాకినాడ జిల్లా వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు గునపర్తి కొండలరావు, దళిత ప్రజా సమితి కాకినాడ జిల్లా అధ్యక్షులు, ప్రత్తిపాడు బీఎస్పీ ప్రధాన కార్యదర్శి బత్తిన తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## చమురు సంస్థలు నిర్లక్ష్య వైఖరిపై 19వ రోజు కొనసాగుతున్న ధర్నా

**- దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన జనసేన పార్టీ నాయకులు - ఓడలరేవు గ్రామాన్ని దత్తత తీసుకోవాలి.. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి - జనసేన నాయకులు డిమాండ్**

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** చమురు సంస్థల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, ఓడలరేవు గ్రామ అభివృద్ధి కొరకు ఓడలరేవు గ్రామస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 19వ రోజుకు చేరుతుంది. శుక్రవారం అల్లవరం మండలం జనసేన పార్టీ నాయకులు ఓడలరేవు గ్రామంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు రొక్కాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఓడలరేవు గ్రామంలో గత మూడు దశాబ్దాల నుండి చమురు సంస్థలు కోట్ల రూపాయలు తరలించుకుపోతున్నారు తప్ప ఒక గ్రామాన్ని అభివృద్ధి చేయటంలో, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటంలో నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తుందని, ఫ్రూమోటెక్ కంపెనీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, నిరోధ్యోగ యువతను మోసాగిస్తుందని ఆగ్రహ వ్యక్తం చేశారు. గత 19 రోజులనుండి దీక్షలు చేస్తున్న ఇప్పటివరకు చమురు సంస్థలు పట్టించుకోకుండా వుండటం దారుణమన్నారు. ఓఎన్జిసి టెర్మినల్ లో గ్రామానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా దూర ప్రాంతాలకు చెందిన ఇతరులకు ఉద్యోగాలు కల్పించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ్య కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల అధ్యక్షుడు దెందుకూరు సత్యనారాయణ రాజు, కొల్లు విష్ణుమూర్తి, జనసేన నాయకులు గుర్రం కృష్ణ, గునిశెట్టి చినబాబు,కంకిపాటి గోపి, తిక్క శేషుబాబు, పోలిశెట్టి బాబులు, కామాడి గంగా భవాని, గోళ్ళ కమల, చెట్ల మంగ తయారు, నల్లరాము, ఆకుల నాగ శ్రీను, కాకిలేటి హరికృష్ణ, పోతుల రవికిరణ్, పిండి గణపయ్య, యాళ్ల బిందాస్, తదితరులు పాల్గొన్నారు.



## అమలాపురంలో హలీం ఘుమఘుమలు

**- కోనసీమ ప్రజలకు అందుబాటులో హలీం**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆరోగ్య ప్రదాయిని హలీం అమలాపురం రంజాన్ మాసం ప్రారంభం కావడంతోనే కోనసీమ ముఖ్య పట్నం అమలాపురంలో హలీం అమ్మకాలు ఊపందుకున్నాయి. నాన్ వెజ్ ప్రియులు ఎంతో ఇష్టంగా తినే హలీం కు కోనసీమలోనూ మంచి ఆదరణ లభిస్తుంది . పవిత్ర రంజాన్ నెలలో ముస్లిం సోదరులతో పాటు ప్రతి ఒక్కరూ హలీం ను రుచి చూస్తుంటారు దీంతో అమలాపురంలో స్థానిక



షాది ఖానా వద్ద, టౌన్ బ్యాంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఏ వన్ ప్యూర్ హైదరాబాది హలీం సెంటర్ వద్ద హలీం ప్రియులతో కిటకిట లాడుతోంది. అయితే ముస్లిం సోదరులు రంజాన్ ఉపవాస దీక్ష లో ప్రత్యేకించి తీసుకొనే ఈ హలీం కు రుచితో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో హలీం ను తినేందుకు అధిక సంఖ్యలో కోనసీమ నలుమూలల నుండి హలీం సెంటర్ వద్దకు హలీం ప్రియులు చేరుకుంటున్నారు. దీనిపై హలీం సెంటర్ నిర్వాహకులు ఎండీ ఆషిక్ మున్నా మాట్లాడుతూ కోనసీమ ప్రజలకు హలీం రుచులను చూపించాలనే ఉద్దేశంతోనే ఎంతో శ్రమతో కూడిన పనైనా తాను ఇబ్బందిగా చూడకుండా ఐదుగురు సభ్యులను హైదరాబాద్ నుండి ప్రత్యేకించి నెల రోజులు ముందే




తీసుకువచ్చి హలీం వంటకాన్ని సకాలంలో అందజేస్తున్నామన్నారు. ఇది ఇరానీ వంటకం అని హలీం తయారీలో జీడిపప్పు, పిస్తా శనగపప్పు, మినప్పప్పు, గోధుమలు,తో పాటు మటన్, నెయ్యి, పంచదార వంటి ఆరోగ్యకరమైన అధిక ప్రోటీన్లు ఉండే వాటితో దీన్ని తయారు చేయడం జరుగుతుందని ఇది ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు పొయ్యిపై శ్రమతో చేయాలన్నారు. హలీం తినడం వల్ల చాలా ఆరోగ్యంగా ఉంటామన్నారు. అలాగే తమ హలీం సెంటర్ వద్ద పాయా రోటి తో పాటు మటన్ బిర్యానీ, చికెన్ బిర్యానీలు, చికెన్ హలీం కూడా అందుబాటులో ఉన్నాయని దీనికి కావలసినవారు ముందుగా ఆర్డర్ బుక్ చేసుకునే సదుపాయం కూడా ఉందని మున్నా తెలిపారు. అమలాపురం టౌన్ బ్యాంక్ ఎదురుగా ఉన్న తమ హలీం సెంటర్ వద్ద కూర్చుని తినే సదుపాయంతో పాటు పార్సిల్ సదుపాయం కూడా ఉందని అలానే కుటుంబ సభ్యులతో వచ్చి హలీం రుచులను ప్రతి ఒక్కరు ఆస్వాదించాలని మున్నా కోరారు. ముందుగాకావలసినవారు ఈ ఫోన్ నెంబర్‌కు 8978268786 సంప్రదించాలని ఆయన తెలిపారు.

## నూతనంగా శక్తి టీమ్స్ వెహికల్స్ ప్రారంభించిన ఎస్పీ

**అమలాపురం జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మూడు డివిజన్లకు జిల్లా వ్యాప్తంగా మహిళలు మరియు ఆడపిల్లల భద్రతకు ప్రత్యేకంగా పనిచేయడానికి జిల్లా ఎస్పీ బి కృష్ణారావు నూతనంగా శక్తి టీమ్స్ ఎర్పాటు చేసి శుక్రవారం నాడు శక్తి టీమ్స్ వెహికిల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఐదు శక్తి టీమ్స్ ఏర్పాటు చేసి అమలాపురం సబ్ డివిజన్ కు రెండు టీమ్,లు కొత్తపేట సబ్ డివిజన్‌కు రెండు టీమ్‌లు రామచంద్రాపురం డివిజన్‌కు ఒకటి టీమ్ కేటాయించినట్లు తెలియజేశారు ఈ ఐదు టీమ్స్ కూడా జిల్లావ్యాప్తంగా మహిళలు ఆడపిల్లలు భద్రతకు ప్రత్యేకంగా



పనిచేస్తాయని తెలియజేస్తూ శక్తి టీమ్ పెంబర్స్‌తో మహిళా సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు ఆడపిల్లలకు వారి యొక్క భద్రతకు చురుకుగా పని చేయాలని ప్రజలందరికీ శక్తి ఉమెన్ మరియు చైల్డ్ సేఫ్టీ యాప్ యొక్క ఉపయోగాలు ప్రజలకు తెలిసేలా కార్యాచరణలు చేపట్టాలని సూచించారు అలాగే మహిళా పోలీసులందరూ వారి పరిధిలో మహిళలు ఆడపిల్లలకు చేరువుగా ఉంటూ సత్సంబంధాలు మెరుగుపరుచుకుని ఏ సమస్య అయినా ధైర్యంగా చెప్పుకునే విధంగా వారితో వెలగాలని సూచించారు. జిల్లాలోని మహిళలు ఆడపిల్లలు ఎవరికైనా ఎటువంటి సమస్య వచ్చినా ధైర్యంగా పోలీస్‌కి తెలియజేయాలని అత్యవసర సమస్యల సమయంలో శక్తి యాప్‌లు ఉపయోగించుకోవాలని ఎస్పీ బీ.కృష్ణారావు కోరారు.



## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను మూడు రోజుల్లోనే బాధితులకు అప్పగింత

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం సర్కిల్ గడిచిన 3 రోజుల్లో ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు 5 ఫోన్లు అప్పగించారని అంబాజీపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. చిరంజీవి, పి.గన్నవరం సిఐ భీమరాజు రుద్రరాజులు సంయుక్తంగా తెలిపారు. పి.గన్నవరం సర్కిల్ పరిధిలో ఎవరైనా మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే మీ సమీప పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చెయ్యాలని పి.గన్నవరం సిఐ భీమరాజు రుద్రరాజు చెప్పారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లు అందుకున్న బాధితులు పి గన్నవరం సిఐ భీమరాజుకి, అంబాజీపేట ఎస్సై కే చిరంజీవికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన రాయవరం మండలం మాచవరంలో చోటు చేసుకుంది, మాచవరం నుండి రామచంద్రపురం వెళ్లే ప్రధాన రహదారిలో శాఖ శ్రీనుకు చెందిన ఇటుక బట్టి ఎదురుగా సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని, మోటార్ సైకిల్‌తో వెనకనుంచి ఢీకొట్టి అదుపు తప్పి రోడ్డుపై పడిపోగా మోటార్ సైకిల్ నడుపుతున్న మండపేట మండలం ఏడిద గ్రామానికి చెందిన చొక్కా సతీష్ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందగా , మరో వ్యక్తికి గాయాలయ్యాయి, సదరు సంఘటనపై రాయవరం ఎస్.ఐ డి. సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా సంఘటనాస్థలాన్ని రామచంద్రపురం ఎస్డిపిఓ బి.రఘువీర్, మండపేట రూరల్ సీ.ఐ పి.దొర రాజు పరిశీలించారు.





## చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డ వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్ష..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అయినవిల్లి లంక గ్రామ శివారు గాలితిప్ప పేటకు చెందిన మూడేళ్ల బాలికపై డెక్క రాంబాబు( 50) అనే వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడని పి గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ భీమరాజు తెలిపారు. 11/5/23 న గాలి తిప్ప పేటకు చెందిన రాంబాబు మూడేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం చేశాడు. పాప తల్లికి జరిగిన విషయం చెప్పడంతో అదే రోజు అయినవిల్లి పోలీస్ స్టేషన్ లో రాంబాబు పై ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై ఎస్. నాగేశ్వరరావు కేసు నమోదు చేసి. దర్యాప్తు చేపట్టారు. ఈరోజు కాకినాడ ఫోక్స్ కోర్టులో గౌరవ న్యాయమూర్తి కె శ్రీదేవి నిందితునికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష. వెయ్యి రూపాయలు జరిమానా విధించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ తరపు న్యాయవాది జి వెంకటరత్నం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా కోనసీమ జిల్లాఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ చిన్నారులు. మహిళల పై అఘాత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. కేసు దర్యాప్తులో భాగంగా అప్పటి కొత్తపేట డి.ఎస్.పి కెవి రమణను. ప్రస్తుత కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ ను. కేసు ట్రయల్ లో చక్కని ప్రతిభ చూపిన అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ భీమరాజును. సిబ్బందిని ఎస్పీ అభినందించారు..

## విహారయాత్ర బస్సులను జెండా ఊపి ప్రారంభించిన డిఆర్ఓ బిఎల్ఎన్.రాజకుమారి

### - జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో..





**అమలాపురం జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబే ద్కర్ కోనసీమ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల విద్యా విజ్ఞాన అధ్యయన విహార యాత్ర బస్సులను స్థానిక కలెక్టరేట్ నందు శుక్రవా రం జిల్లా రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి జెండా ఊపి విజ్ఞాన యాత్రను ప్రారంభిం చారు. ఈ విహారయాత్ర ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు 131 మంది 8 ,9 తరగతుల విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులతో బయలు దేరిందన్నారు విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించేందుకు ఈ విజ్ఞాన అధ్య యన యాత్రను రూపొందించారన్నారు. ఈ యాత్రలో భాగంగా విద్యార్థులు తిరుపతిలోని ఐఐటీ తిరుపతి, రీజినల్ సైన్స్ సెంటర్, తిరు పతి జూలాజికల్ గార్డెన్, చంద్ర గిరి కోట వంటి ప్రముఖ విద్యా, శాస్త్ర, సాంస్కృతిక ప్రదేశాలను సందర్శించ నున్నారన్నారు. అనంతరం జిల్లాలోని కోరింగ అభయా రణ్యాన్ని పరిశీ లించనున్నారన్నారు. ఈ విజ్ఞాన యాత్ర విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన, ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను టెక్నాలజీ అభివృద్ధి వంటి అంశాలపై సం పూర్ణమైన అవగాహన పెంపొందించేలా రూపొందించబడింద న్నారు. ఈనెల 21న ప్రారంభమైన ఈ యాత్ర, ఈనెల 23న విజయవంతంగా కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం భాష, ఉప విద్యాశాఖ అధికారులు జి సూర్య ప్రకా శం, సుబ్రహ్మణ్యం, ఎంఈఓలు జిల్లా సైన్స్ అధికారి జి వి ఎస్ సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలి

### - హెూటల్స్, టీ షాప్స్ యజమానులతో సమీక్ష సమావేశం - మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** హెూటల్స్,టీ షాప్స్‌లలో నాణ్యత లోపాలు లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమీషనర్ టి.వి.రంగారావు పేర్కొన్నారు. హెూటల్స్, టీషాప్స్ యజమానులతో నాణ్యత ప్రమాణాలపై సమావేశం నిర్వహించారు. హెూటల్స్‌లో పార్సిల్ ఇచ్చేటప్పుడు ప్లాస్టిక్ కవర్లలో టిఫిన్స్ పార్సిల్స్ చెయ్యవద్దని అరటి ఆకులు విస్తరాకులు వాడాలని ఆదేశించారు. టీ పార్సిల్స్ ప్లాస్టిక్ కవర్లలో వేసి పార్సిల్స్ చెయ్యవద్దన్నారు. టీ స్టాల్స్‌లో పేపర్ గ్లాసు ఉపయోగించకూడదని ప్రత్యామ్నాయంగా గాజు గ్లాసులు, స్టీల్ గ్లాసులు వాడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.సత్తి రాజు వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## చెత్త నుంచి సంపద తయారీపై అవగాహన కార్యక్రమం



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా పంచాయతీ అధికారి అదేశాలను అనుసరించి అల్లవరం మండలం కొమరగిరి పట్నం లోకల్ ట్రైనింగ్ సెంటర్ ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ వద్ద అల్లవరం, అమలాపురం, మామిడికుదురు, మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, మరియు క్లాప్ మిత్రా లకు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పనితీరు, తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట, నాడెపు తొట్టెలలో సెమీ కంపోస్ట్ తయారి విధానం, వెర్మీ తొట్టె లలో వెర్మీ కంపోస్ట్ తయారీ విధానం పై డివిజనల్ పంచాయతీ అధికారి పి.బొజ్జిరాజు ఆధ్వర్యంలో అల్లవరం విస్తరణ అధికారి యూ. నాగేంద్ర మరియు ఎఫ్ టి సి మధు మహేష్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం లో గ్రామ సర్పచ్ రాకాపు విజయలక్ష్మి, మామిడి కుదురు,అమలాపురం మండలాల విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్లన్నీ బాగు పడ్డాయి

### తెలుగుదేశం పార్టీ నాయకులు గుబ్బల మూర్తి





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో రోడ్లు బాగు బాగు రోడ్లు సుందరమయం ప్రయాణం సుఖమయం కొత్తపేట ఎమ్మెల్యే నియోజక వర్గ రోడ్లపై ప్రత్యేక దృష్టి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్లన్నీ బాగుపడ్డాయని కొత్తపేట సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గుబ్బల మూర్తి అన్నారు. కొత్తపేట నియోజక వర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రోడ్లపై ప్రత్యేక దృష్టి నిలిపి మరమ్మతులు చేపట్టారని. గ్రామాలలో సిమెంట్ రోడ్లు ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఆర్ & బి రోడ్లపై నూతనంగా రోడ్లు నిర్మిస్తున్నారు.పలు కొత్త రోడ్లకు శంకుస్థాపన చేశారు. పూర్తిగా పాడైన రోడ్లను కొత్త రోడ్లు గాను అక్కడక్కడ గుంతలు ఏర్పడిన రోడ్లను గుంతలు పూడ్చి పాడైనచోట్ల నూతనంగా రోడ్లు వేశారు. దీంతో నియోజకవర్గంలో రోడ్లన్నీ సుందరమయంగా తయారు చేశారని సుఖవంతమైన ప్రయాణం రోడ్లుపై జరుగుతుందని గుబ్బల మూర్తి అన్నారు.గత ప్రభుత్వంలో పెద్ద పెద్ద గుంతలతో రోడ్లపై ప్రయాణం చేయలేని దుస్థితి దాపురించింది.రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకయాతన పడేవారు. ఉదాహరణకు రావులపాలెం నుండి అమలాపురం వెళ్ళుటకు 45 నిమిషాలు పట్టవలసిన సమయం రెండు గంటల పైనే పట్టేది. రోడ్ల ప్రమాద బారినపడి అనేకమంది ఆసుపత్రి పాలయ్యారు. కొంతమంది మరణించారు.ప్రమాదం జరిగిన లేదా అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే సమయం మించిపోయి ప్రమాదం అంచుల్లోకి చేరిన వారు ఉన్నారు.అటువంటి పరిస్థితుల్లో రోడ్ల కోసం పెద్ద ఉద్యమాలే జరిగాయి. అప్పటి ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీ నాయకులు రోడ్ల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేశారు. జనసేన బిజెపి ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలే చేపట్టారు. ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు రోడ్లపై వరి నాట్లు నాటారు. చెరువులుగా ఏర్పడిన గుంతలలో పడవ ప్రయాణం చేస్తూ విన్నుత రీతిలో నిరసన తెలియజేశారు. ప్రతిపక్ష పార్టీ ఉద్యమానికి తలవొగ్గి అప్పటి ప్రభుత్వం కొన్ని రోడ్లు వేశారు.అభివృద్ధిలో రోడ్లు కూడా భాగస్వామ్యం అనే ఆలోచనతోనే ఎప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు రోడ్లకు ప్రాధాన్యతిచ్చి రోడ్లకు నిధులు కేటాయిస్తారన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో రోడ్లు బాగుంటాయనేది ప్రజల నమ్మకం.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అడగకుండానే కూటమి ప్రభుత్వంలో రోడ్డు నిర్మిస్తున్నారు.రోడ్లపై ప్రయాణం నరకయాతనకు విముక్తి కలిగి ప్రయాణికులు సుఖవంతమైన ప్రయాణం చేస్తున్నారు. రోడ్లు ఎక్కడికక్కడ బాగు పడడంతో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని మెచ్చుకుంటున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అడగకుండానే చేసేది మంచి ప్రభుత్వం. రాష్ట్రంలో మంచి ప్రభుత్వ నడుస్తుందని ప్రజలు అనుకుంటూన్నారు అని ఆయన తెలియజేశారు.



## సారూ పంట పొలాలకు నీరందివ్వరూ



**కాజూలూరు, విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా కాజులూరు మండలం ఆర్యావటం గ్రామంలో తుమ్మలపల్లి లంక లో సాగునీరు అందక ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రాజశేఖర్ వళ్ళు రాజబాబు పంట పొలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ సాగునీరు అందక పంట పొలాల బీటలు తీసి ఎండిపోతున్నాయని అధికారులు మరియు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల లక్షల రూపాయిలు పెట్టుబడి పెట్టినతరువాత మండలంలో కాలువ శివారు భూములు అన్ని చోట్ల ఇదే పరిస్థితి ఏర్పడిందని దీనికి కారణం ఇరిగేషన్ అధికారుల వద్ద నీటి సామర్థ్యం యొక్క ప్లానింగ్ లేకపోవడమే అని అన్నారు చింతపల్లి లాకులు వద్ద నుంచి ఈ ఏరియా దూరం కావడం వల్ల కిందవరకు సాగునీరు అందడం లేదు అని అన్నారు. ముందుగా గ్రహించిన కొంతమంది రైతులు సుమారుగా 100 ఎకరాల పైబడి ఈ ప్రాంతంలో విత్తనాలు చల్లలేదని చల్లిన వాటికి నీరు లేక రైతులు గగ్గోలు పెడుతున్నారు. తాత్కాలికంగా పైనుంచి కింద వరకు సాగునీరు వృధా కాకుండా కాలవ చివర భూములకు యుద్ధ ప్రాతిపదికన సిబ్బంది నియమించి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఈ సమస్యను అధికారులు శాశ్వతంగా పరిష్కరించి సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు అనంతరం ఇరిగేషన్ ఏ ఈ తో మాట్లాడారు ఈ కార్యక్రమంలో గిసాల భీమేశ్వరరావు పోలినాటి కృష్ణయ్య పోలనాటి హనుమంతు గీసాల కొండయ్య కాకరపల్లి విశ్వనాథం పాల్గొన్నారు.



## శ్రీ వడ్డీ పోలమ్మ
# ఉత్సవాలకు రాటముహూర్తం

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట గాంధీనగర్‌లో వేంచేసియున్న శ్రీవడ్డిపోలమ్మ కుంచాలమ్మ అమ్మవార్ల ఉత్సవాలకు రాట ముహూర్తం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రెల్లీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ చోడే శ్రీకష్ణ హాజరై అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీకష్ణకు ఘనంగా స్వాగతం పలికారు. ఈనెల 29వ తేదీ నుంచి ఉత్సవాలు మొదలై తొమ్మిదిరోజుల పాటు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ పెద్దలు మీసాల శ్రీను, ముత్యాల నాగేశ్వరరావు, బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.



# రేపు..ఎల్లుండి విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మండలం తాపేశ్వరం, ఏడిద విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో శనివారం, ఆదివారం విద్యుత్ సరఫరా కు అంతరాయం కలగనుంది. ఈ నెల 22, 23 తేదీల్లో ఉదయం 06.00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు 132 కేవీ లైన్ పనుల నిమిత్తం తాపేశ్వరం విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని 33 కేవీ ఏడిద-తాపేశ్వరం ఫీడర్ విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు రామచంద్ర పురం విద్యుత్ డి ఈ కే రత్నాలరావు తెలిపారు. తాపేశ్వరం, అర్తమూరు, ఇప్పనపాడు, పేకెటి పాకలు, పాలతోడు, వెలగతోడు, ఏరియా, మెర్నిపాడు గ్రామా లకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయన అన్నారు.



## రవ్వ సిద్ధు శ్రీ రాజ్ జన్మదినం సందర్భంగా
# అభాగ్యులకు అన్నదానం




**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** శుక్రవారం లయన్ కొప్పిశెట్టి లక్ష్మయ్య బ్రహ్మార్పణ్ లయన్స్ ఉచిత అభాగ్యుల భోజన పథకంలో శుక్రవారం అన్నదాత ఐ. పోలవరం మండలం గోగుల లంక గ్రామపంచాయతీ చిరంజీవి, రవ్వ సిద్ధు శ్రీ రాజ్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు లోవ రాజశేఖర్ మోహన శ్రీరామ తులసి దంపతులు బ్రహ్మార్పణలో అభాగ్యులకు భోజనములు, ఫ్రూట్స్ ఏర్పాటు చేసినారు. వీరికి ఆ అభాగ్యుల ఆశీస్సులు మరియు వీరి సేవా దృక్పథానికి మరియు సిద్ధు శ్రీ రాజ్ పుట్టినరోజు సందర్భంగా తాళ్ళరేవు లయన్స్ సభ్యులు ప్రత్యేక శుభ అభినందనలు, శుభాశీస్సులు తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు సిద్ధు శ్రీ రాజ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



## కొత్తపేట నియోజకవర్గం
# యంఆర్‌పియస్ & యంయస్‌పి అనుబంధ సంఘాల సమావేశం

**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,కొత్తపేట నియోజకవర్గం యంఆర్‌పియస్ మరియు యంపియస్ అనుబంధ సంఘాల సమావేశం ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు రాచర్ల అరుణకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ ఉపాధ్యక్షులు కొమ్మర వీర రాఘవ మాదిగ, జిల్లా ఎం.ఎస్.పి ప్రదాన కార్యదర్శి గంధం యాకోబు మాదిగ,తోత్తరమూడి శ్రీనివాస్ మాదిగ, కముజు శ్రీను మాదిగ పాల్గొని మొదటగా బాబు జగజ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించి, 30 ఏళ్లుగా జాతి కోసం ఎన్నో త్యాగాలు చేస్తూ, జాతిని అనునిత్యం మేలు కొలుపుతూ, మాదిగ జాతి 100 తరాల భవిష్యత్తు అయిన రిజర్వేషన్ల వర్గీకరణ ప్రధాన లక్ష్యంగా సుదీర్ఘ పోరాటం చేసి ఫలాలను జాతికి అందించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



చిత్రపటానికి మరియు అందుకు సహకరించిన దేశ ప్రదాని నరేంద్ర మోడీ కి,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్‌కి, కొత్తపేట శాశన సభ్యులు బండారు సత్యానందరావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి,స్వీట్స్ పంచుకొని ఆనందోత్సవాలు జరుపుకోవడం జరిగిందనీ ఈ సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్‌కి, క్యాబినెట్లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన మంత్రుల కు, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి, శాసన సభ్యులందరికీ మరియు నాయకులకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తరపున, కొత్తపేట నియోజక వర్గం యంఆర్‌పియస్ మరియు యంపి యస్ అనుబంధ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలపడం జరిగిందని ఈ సందర్భంగా 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరులకు ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సమావేశంలో ముప్పిడి రాజు మండల ఎం.ఎస్.పి అధ్యక్షులు, పోసిపో మీరా సాహేబ్, రావులపాలెం మండల ఎం.ఆర్.పి.ఎస్. & ఎం.ఎస్.పి అధ్యక్షులు కొడమం చిలి చిరంజీవి,యార్లగడ్డ మమ్ము, కాకిలేటి శ్రీను,పల్లేటి నరసయ్య, దిరిసిన ఆంజనేయులు,యార్గగడ్డ సుదీర్, లంక ప్రేమకుమార్, ప్రవీణ్,కొమ్మర సత్తియ్య, కొమ్మర రాంబాబు,మనోహర్, కౌలురి సుందరరావు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.





# మార్షల్ ఆర్ట్స్ బాలికలకు ఒక ఆత్మరక్షణ కవచం

**- ఎస్ఐ.బుచ్చిబాబు**





**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** బాలికలు తమ ఆత్మ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని మండపేట రూరల్ ఎస్ ఐ బుచ్చిబాబు పేర్కొన్నారు. మండపేట మండలం ఇప్పనపాడు ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం బాలికలకు మార్షల్ ఆర్ట్స్ నిపుణులు గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు నేతృత్వంలో ఆత్మరక్షణ మెళకువలు శిక్షణ ఇచ్చారు.ఎస్ఐ మాట్లాడు తూ పోలీసు శాఖ మహిళలకు రక్షణగా ఉంటుందన్నారు. విద్యా దశ నుండి బాలికలు స్వీయ సంరక్షణ నేర్చుకోవడం చాలా అవసర మని పేర్కొన్నారు. కరాటేలో శిక్షణ ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ మదర్ తెరిసా సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్ టి.అబ్బులు, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ ఎం.దుర్గారావు, పిఈటిలు మహిళా పోలీస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా జనసేన నేత శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధి 18 గ్రామాలలో నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు పార్టీ శ్రేణులు వాడవాడలా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని చెముడులంకలో మాజీ ఎంపీటీసీ, జనసేన నేత నాగిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య అధ్యక్షతన శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం వేకువ జామున ఘనంగా నిర్వహించారు. ముందుగా బాణసంచా కాల్చి, బర్తడే కేక్ ను కట్ చేసి, వితరణ చేసి, వారంతా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఇటీవల పిఠాపురం నియోజకవర్గంలో జరిగిన జనసేన ఆవిర్భావ సభ విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే జనసేన అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు, ఆదేశాలకు అనుగుణంగా మన నియోజకవర్గ నేత శ్రీనివాస్ చేస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంక వరప్రసాదరావు, ఎంపిటిసి జాంపోలు నాగేశ్వరరావు, జనసేన నేతలు సలాది జయప్రకాష్ నారాయణ, నాగిరెడ్డి మహేష్, పడాల అమ్మిరాజు, కొత్తపల్లి నగేష్, తమ్మన ఏసు, అడబాల వీర్రాజు, పామర్తి పేర్రాజు, పేరపు చిన్న, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# హెయిర్ కలర్ వేసుకున్నప్పుడు డ్రై షాంపుతో ఉపయోగం



ఆడవారి జుట్టు ఎంత ఆరోగ్యంగా ఉంటే అంత అందంగా కనబడు తుంది. జుట్టు ఆరోగ్యంగా ఉండటం అంటే ఎంతో సాఫ్ట్, ఎటువంటి చుండ్రు లేకుండా ఉండటం. దాంతో పాటు జుట్టు చిట్లిపో కుండా ఉండటం. చాలా మంది మహిళలకు ఏదో ఒక జుట్టుకు సంబంధించిన సమస్య ఉంటుంది. కొంత మంది మహిళలు జుట్టు కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. వారానికి ఒకసారైనా హెయిర్ ప్యాక్ వేసుకోవడం చేస్తారు. చాలా సమయాన్ని హెయిర్ కేర్‌పై కేటాయిస్తారు. కానీ వారిలో తగిన పోషకాలు లేకపోవడం వల్ల జుట్టుకి బలం చేకూరదు. కాబట్టి హెయిర్ కేర్‌లో భాగంగా తగినన్ని పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం కూడా అవసరమే అని గుర్తుంచుకోవాలి. ఏదైనా సందర్భం వచ్చిన ప్పుడు జుట్టు జిడ్డుగా మారటం, చుండ్రు బయటకు కనిపిం చడం వంటివి జరుగు తూనే ఉంటాయి. అలాంట ప్పుడు రెడీ అవటానికి చాలా సమయం పడుతుంది. కానీ అటువంటి సమస్యను తక్కువ సమయంలో పోగొట్టడం సాధ్యం కానే కాదు. ఈ సమస్య మీరు కూడా ఎదుర్కొంటే డ్రై షాంపూని వాడడం మొదలు పెట్టండి. దీని వల్ల గొప్ప ఫలితం మీరు పొందవచ్చు. ఎక్కువ ప్రయా ణాలు చేసే వారికి డ్రై షాంపూ బాగా ఉపయోగపడుతుంది. దీన్ని పరిమితుల్లో వాడటం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా రావు. తల స్నానం చేయడానికి సమయం లేనప్పుడు దీనిని ఉపయోగించడం మేలు. డ్రై షాంపూతో జుట్టుని శుభ్రంగా కని పించేలా చే యవచ్చు. అ ది కూడా నీరు లేకుండా డ్రై షాం పూను జుట్టుకు రాసు కుని హెయిర్ డ్రయ్య ర్‌తో జుట్టును ఆరబెట్టుకోవాలి. అంతే చాలా తక్కువ సమయంలో జుట్టు నుండి జిడ్డును మాయం చేయవచ్చు. నిజానికి డ్రై షాంపూ అనేది ఒక పొడి. దీనిని వాడటానికి నీరు అవసరం ఉండదు. దాంతో జుట్టు త్వరగా ఆరిపోతుంది. డ్రై షాంపూకు జుట్టు నుండి జిడ్డు మరియు నూనెలను తొల గించే గుణం ఉంది. దాంతో జుట్టు మొత్తం తాజాగా మారుతుంది. తల స్నానం చేసినట్టు అనిపిస్తుంది. డ్రై షాంపూను జుట్టుకు స్ప్రే చేస్తున్నప్పుడు కొద్దిగా దూరం ఉంచి స్ప్రే చేయాలి. ఎక్కువగా జిడ్డు ఉన్న ప్రదేశం నుండి మొదలు పెట్టి మొత్తం జుట్టు కు అప్లై చేయాలి. మంచి ఫలితం పొందడానికి ఎక్కువసేపు డ్రై షాంపూ రాసుకుని ఉండాలి. ముందుగా డ్రై షాంపూ బాటిల్‌ను షేక్ చేసి పెట్టుకోవాలి. జుట్టును రెండు భాగాలుగా విభజన చేయాలి. ఇప్పు డు డ్రై షాంపూను తీసుకొని జుట్టుపై స్ప్రే చేసుకోవాలి. మెల్లిగా మసాజ్ చేస్తూ జుట్టు మొ త్తానికి అప్లై చేయాలి. ఇలా కొన్ని నిమిషాలు వరకు వదిలేసి, చివరగా జుట్టును దువ్వుకో వాలి. ఇలా చేయ డం వల్ల మిగిలి పోయిన పొడి రాలిపోతుంది. కానీ ఒకసారి డ్రై షాంపూ వాడిన తర్వాత తలస్నానం చేయకుండా మళ్లీ డ్రై షాంపూని వాడకూడదు.

# ఆలమూరు..కవులకు నెలవు





**ఆలమూరు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్ :** సాహితీ ప్రక్రియలు ఎన్ని ఉన్నా సమాజాన్ని చైతన్య పరచడంలో కవిత్వానిదే ప్రథమ స్థానం. 1999లో పారిస్లో జరిగిన యునెస్కో సదస్సులో మార్చి 21వ తేదీని ప్రపంచ కవితా దినోత్సవంగా నిర్వహించాలని తీర్మానించారు. ప్రపంచ వ్యాప్తంగా కవితా రచన, పఠనం, ప్రచురణని ప్రోత్సహించడం, జాతీయ, అంతర్జాతీయ కవిత్వాల ఉద్యమ స్ఫూర్తిని పదిలపరచడం దీని ముఖ్య ఉద్దేశాలు. తెలుగు కవిత్వంలో తమదైన శైలిలో రచనలు చేసిన ఎందరో కవులకు పుట్టినిల్లుగా ఆలమూరు ఖ్యాతిగాంచింది. 14వ శతాబ్దానికి చెందిన మడికి సింగన మండలంలోని మడికి గ్రామానికి చెందిన కవి. ఈయన మొదట తొయ్యేరుని పాలించిన అనపోత భూపాలుడి దగ్గర మంత్రిగా పనిచేసి తరువాత ప్రస్తుత తెలంగాణాలో ఉన్న రామగిరి సంస్థానంలో ఆస్థాన కవిగా ఎన్నో గొప్ప రచనలు చేశారు. పద్మపురాణం, సకలనీతి సమ్మతము ఈయన ముఖ్య గ్రంథాలు. 1927 జనవరి 27న ఆలమూరులో జన్మించిన పోతుకూచి సాంబశివరావు పేరు తెలియనివారు తెలుగు సాహితీలోకంలో ఉండరు. పద్య, వచన, గేయకవిత్వంలో తనదైన శైలిలో కవితలు రాసిన పోతుకూచి సాంబశివరావు తెలుగులో చుక్కలు అనే లఘుకవితా ప్రక్రియను సైతం సృష్టించారు. రాసి-సిరా, అనురాగం, పోతుకూచీయం, శిఖరాలు, అగ్నినాదాలు, చైతన్యకిరణాలు అనే కవితా సంకలనాలను వెలువరించారు. 2017లో ఈయన పరమపదించారు. 1938లో ఆలమూరు మండలం చింతలూరులో జన్మించిన ఈమె ఆలమూరు వాసి, ప్రముఖ రచయిత పోలాప్రగడ సత్యనారాయణమూర్తిని వివాహం చేసుకున్నాక తన సాహితీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. కథ, నవల, గేయాలతో పాటు కవిత్వంలోనూ తనదైన ప్రజ్ఞ ప్రదర్శించారు. 80వ పడిలో సైతం నేటి వర్ధ మాన రచయితలకు స్ఫూర్తి కలిగించే రచనలు చేస్తున్న ఈమె రచించిన కవితల పందిరి, సీతారామ సంకీర్తనలు కవితా సంకలనాలు ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాయి.

# రైతులకు తక్షణం సాగునీరు ఇవ్వండి

## మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



**అచ్చంపేట, విశ్వం వాయస్ న్యూస్:** అచ్చంపేట మండలం పరిధిలో సాగునీరు లేక రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని తక్షణం చింతపల్లి మేజర్ మీద సాగునీరు విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఎన్ ఎస్ పి అధి కారులను ఫోన్లో కోరారు. వర్షాభావ పరిస్థితుల వల్ల సాగునీరు లేక మిరప రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలు రైతులు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దృష్టికి తీసుకుని రాగా, ఆయన ఎన్ ఎస్ పి అధికారులు అడిగి వివరణ తీసుకున్నారు. రైతులు కు ఇబ్బంది కలగకుండా తక్షణం సాగునీరు విడు దల చేయాలని కోరారు. చింతపల్లి మేజర్ కింద రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టుగా తన దృష్టికి వచ్చిందని అధికారులకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎన్ ఎస్ పి అధికారులు రేపటి నుంచి సాగునీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

# షేక్ ఫాతిమా బేగం కి నివాళులర్పించిన డాక్టర్ గజల



**నకరికల్లు, విశ్వం వాయస్ న్యూస్:** నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామపంచాయతీ పాపిశెట్టిపాలెం గ్రామంలో ఇటీవల అంగన్వాడీ టీచర్ షేక్ ఫాతిమా బేగం పరమపదించారు.

ఈరోజు ఫాతిమా బేగం దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భవనం రాఘవరెడ్డి వైస్ ఎంపీపీ షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.




విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


# మాదిగల 30ఏళ్ల సుదీర్ఘ పోరాటం నేడు ఫలించింది - బత్తుల

## - మాదిగ నాయకులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:**
మాదిగల పోరాటసమితి అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చేసిన పోరాటానికి ఎస్సీ వర్గీకరణ ద్వారా నేడు తెర పడిందని, సుమారు 58 ఉపకులాలకు న్యాయం జరుగుతుందని రాజానగరం శాసనసభ్యులు బలరామకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన కోరుకొండ జనసేనపార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే, మాదిగల రిజర్వేషన్ ల సమస్యకు పరిష్కారం చూపిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారని, దానిలో భాగంగా నేడు 30ఏళ్ల మాదిగల సుదీర్ఘ పోరాటానికి ఎన్డీఏ కూటమి న్యాయం చేసి, ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ సమస్యకు తెర దించారన్నారు. కేంద్ర, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి గత ప్రభుత్వ పెండింగ్ బిల్లు చెల్లిస్తూ, యువత భవిష్యత్తుకు చక్కటి ప్రణాళికలు రచిస్తూ, వాటి అమలుకు కేంద్రంతో ముందుకు సాగుతుందన్నారు. ఇప్పటివరకు రెండు శాతం ఉన్న రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణతో 15% వర్తించడంతో 58 కులాలకు న్యాయం చేకూర నుందన్నారు. రానున్న డీఎస్సీ ఉద్యోగాలలోను న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం రాజానగరం నియోజకవర్గానికి చెందిన మద్దాల ఏసు పాదం, కొత్తపల్లి రఘు, టి అమృతరావు, భూషణం, సామ్యూల్, ఏసు తదితరులు నియోజకవర్గంలో ఎన్డీఏ విజయానికి కృషి చేశారని, ఈ సందర్భంగా బత్తుల వారిని ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ మాదిగ నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు అడ్డాల శ్రీను, బదిరెడ్డి దొర, అడపా శ్రీనివాస్, దొరబాబు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్ధంగా పనిచేసినా తగిన గౌరవం ఇవ్వలేదు

## వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన పనుల వల్లే పార్టీ వీడుతున్న
## అత్మగౌరవం కోసమే పార్టీని వీడుతున్న
## త్వరలో టీడీపీలోకి చేరుతున్నా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట, విశ్వం వాయస్ న్యూస్:** 'వైసీపీ అధినేత జగన్ వైఖరి, మోసం వల్లే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేను.. 2011లో వైకాపాలో చేరా. దాదాపు 14 ఏళ్లు ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైకాపా బలోపేతానికి కృషి చేశా. 2019 ఎన్నికల్లో విజయం ఖాయం అనుకుంటున్న వేళ మరో వ్యక్తిని తీసుకొచ్చి నిలబెట్టారు. పార్టీ అధికారంలోకి వస్తే నన్ను ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తానని జగన్ బహిరంగంగా హామీ ఇచ్చారు. జగన్ మాట విని కార్య కర్తలు, అభిమానులు పార్టీ విజయం కోసం పనిచేశారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట తప్పి వేరే వారికి మంత్రి పదవి ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల వేళ మర్రి రాజశేఖర్‌కు పదవి అంటూ మోసం చేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాకు కనీస గౌరవం ఇవ్వలేదు అందుకే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రక టించారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు ఎన్నికల బహిరంగ సభలో చిలక లూరిపేటలో పార్టీని గెలిపిస్తే తనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రిని చేస్తానని వైఎస్ జగన్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చాక 2019 నుంచి నాలుగేళ్ల పాటు అదిగో, ఇదిగో అంటూ ఎమ్మెల్సీ పదవిని నాలుగేళ్ల తరువాత ఇచ్చారని చెప్పారు. 2024 ఎన్నికల్లో తన పేరు ఎమ్మెల్యే టికెట్‌కు పరిశీలించకుండా ఇతరులకు కేటాయించి వారి విజయం కోసం పనిచేయమంటే పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ కోసం శ్రమించానని తెలిపారు.

2024 ఎన్నికల్లో పార్టీ అపజయం పొందాక తనను పార్టీ అధిష్టానం తాడేపల్లికి పిలిపించి చిలక లూరిపేట నియోజకవర్గ బాధ్యతలు తీసుకోవాలని చెప్పారని, దానికి తాను అంగీకరించినప్పటికీ దసరాకు ఇన్‌చార్జిగా ప్రకటిస్తామని చెప్పి గుంటూరులో 53వేల ఓట్లతో ఓటమి చెందిన వారికి ఇన్‌చార్జి పదవి కట్టబెట్టారని వెల్లడించారు. పార్టీ కష్టకాలంలో పార్టీ కోసం పనిచేద్దామని అనుకున్నా తన పట్ల పార్టీ అధిష్టానం వ్యవహరించిన విధానం బాధ కలిగించిందన్నారు. దీంతో ఇంకా పార్టీలో కొనసాగడం సముచితం కాదని రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ ద్వారా లభించిన ఎమ్మెల్సీ పదవికి రాజీ నామా సమర్పించాకే, పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొ న్నారు.

ఎమ్మెల్సీ పదవికి ఇచ్చిన రాజీనామాను ఆమో దించాల్సిన బాధ్యత శాసనమండలి చైర్మన్‌పై ఉందని తెలి పారు.

తనకు ఎమ్మెల్సీ పదవి కల్పించిన మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మగౌరవం కోసమే వైసీపీను వీడుతున్నా. త్వరలో తెలు గుదేశం పార్టీలో చేరతా" అని మర్రి రాజశేఖర్ తెలిపారు.

# రొమాంటిక్ సస్పెన్స్ క్రైం థ్రిల్లర్ "ఆర్టిస్ట్" సినిమా

- యువతను ఆకట్టుకునే మంచి సినిమా
- ఈమధ్య కాలంలో ఇలాంటి సస్పెన్స్ క్రైం థ్రిల్లర్ చిత్రం రాలేదు.
- సినిమా చూసిన వారు..కిల్లర్ ఎవరనేది చెప్పకూడదని షరతు
- రాజమండ్రి లోకల్ ఆర్టిస్టులూ నటించారు







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి నగరానికి చెందిన డాక్టర్ జేమ్స్ వాట్ కొమ్ము నిర్మాతగా నిర్మించిన ఆర్టిస్ట్ సినిమా రొమాంటిక్ సస్పెన్స్‌క్రైం థ్రిల్లర్ మూవీగా యువతను ఉర్రూత లూగిస్తోంది. కొత్త హీరో హీరోయిన్లతో తీసిన ఈ చిత్రానికి రతన్ రిషి దర్శకుడు. ఈ మధ్య కాలంలో ఇలాంటి సస్పెన్స్‌క్రైం థ్రిల్లర్ సినిమా రాలేదని చెప్పవచ్చు. అందమైన యువతులను అతి కిరాతకంగా హత్య చేసే సైకో కిల్లర్ ఎవరనే సస్పెన్స్ చివరివరకు కొనసాగించడం బాగా ఆకట్టుకుంటుంది. మన సమాజంలో జరిగే వాస్తవ సంఘటనల ఆధారంగా సినిమా కథ ఉంది. సంతోష్ ,క్రిషేకా పటేల్ హీరో హీరోయిన్లుగా నటించారు. హీరో చెల్లెలు స్వాతిగా స్నేహం మాధురి నటించింది. రాజమండ్రికి చెందిన సింగర్ రాయుడు చంద్రకుమార్ దీంట్లో ఇన్స్పెక్టర్ గా నటించారు. హీరో చెల్లెలు స్వాతిని రేప్ చేసి అతి కిరాతకంగా చంపిన సైకో కిల్లర్ ను పట్టుకోడానికి హీరో విక్కీ (సంతోష్)చేసిన ప్రయత్నాలు ఎలా ఫలించాయనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే. తొలుత సైకో కిల్లర్ పిచ్చ రవి(కాలకేయ ప్రభాకర్) అని పోలీసులు అరెస్టు చేస్తారు. తనలోని ఆర్టిస్టును గుర్తించక పోవడం వల్ల ఇలా హత్యలు చేశానని అతనితో చెప్పిస్తారు. తర్వాత అతను తప్పించుకుని పారిపోతాడు. ఈలోగా సైకో కిల్లర్ పిచ్చరవి కాదని హీరో గుర్తిస్తాడు .అక్కడి నుంచి అసలు సైకో కిల్లర్ ఎవరనే సస్పెన్స్ ప్రేక్షకులకు ఉత్కంఠ రేపుతుంది. అసలు సైకో ఆర్టిస్ట్ కిల్లర్ ఎవరు? అతను ఎందుకు ఇలా హత్యలు చేస్తున్నాడనేది ఆర్టిస్టు సినిమా చూసి తెలుసుకోవాల్సిందే. అయితే సినిమా చూసిన వారు కిల్లర్ ఎవరనేది బయట ఎవరికి చెప్పకూడదుమరి. సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి నేపథ్య సంగీతం చాలా బాగుంది. ఇక నిర్మాత డాక్టర్ జేమ్స్ వాట్ కొమ్ము నేటి యువత అభిరుచికి తగినట్టుగా కొత్తవారితో ఓ మంచి రొమాంటిక్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా తీయడం అభినందించాల్సిన విషయం. శుక్రవారం సాయికృష్ణ ( అనూశ్రీ) థియేటర్ లో ఉదయం ఆటచూసిన యువత ఆర్టిస్టు సినిమా తీసిన విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రొటీన్ సినిమలకు భిన్నంగానేటి తరానికి నచ్చే సన్నివేశాలు ఉన్నాయని వారు చెప్పారు. ఈ సందర్భంగా నిర్మాత డాక్టర్ జేమ్స్ వాట్ కొమ్ము ఆఫీసు మేనేజర్ బళ్ళ హిలీ బాల జ్యోతిర్మయి మీడియాతో మాట్లాడుతూ నూతన నటీనటులతో తీసిన సైకో ఆర్టిస్ట్ గొప్ప హర్రర్ కిల్లర్ సస్పెన్స్ థ్రిల్లర్ అని,యువతను బాగా ఆకట్టుకుందని సంతోషం వ్యక్తంచేశారు. కొత్త నటీనటులు చాలా బాగా నటించారని పేర్కొన్నారు. కేతా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టిస్ట్ సినిమా బాగుందని మెచ్చుకున్నారు. కార్యక్రమంలో కాటం రజనీకాంత్, బూడిద శరత్ కుమార్,డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహం, ఊబకాయానికి ఒకే ఔషధం

## భారత మార్కెట్లో విడుదల




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ఊబకాయం, మధుమేహం బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఇదొక్క మనదేశం లోనే ఉన్న సమస్య కాదు.. ప్రపంచం మొత్తం మధుమేహ, ఊబకాయ రోగులతో నిండిపోతోంది. ఈ నేపథ్యంలో ఈ రెండింటికీ పనిచేసే ఔషధాన్ని ఎలీ లిల్లీ ఇండియా సంస్థ నిన్న భారత మార్కెట్లో విడుదల చేసింది. దీని పేరు 'మౌంజారో'. దీనికి కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ.. సీడీఎస్‌సీవో అనుమతినిచ్చింది. దీనిని సింగిల్ డోస్ వయల్ రూపంలో విడుదల చేశారు. వైద్యులు సిరఫారసు చేసిన ప్రకారం వారానికి ఒకసారి తీసుకుంటే సరిపోతుంది. ఈ ఔషధంలో ఉండే 'టిర్జెపటైడ్' మన శరీరంలోని జీఐపీ (గ్లూకోజ్ డిపెండెంట్ ఇన్సులిన్ ట్రోపిక్ పాలీపెప్టైడ్), జీఎల్‌పీ-1 (గ్లూకోన్ లైక్ పెప్టైడ్-1) అనే హార్మోన్ గ్రాహకాలను ఉత్తేజితం చేస్తుంది. తద్వారా మధు మేహం, ఊబకాయం, అధిక బరువును అదు పులో ఉంచుతుంది. క్లినికల్ ట్రయల్‌లో భాగ ంగా.. ఆహార నియంత్రణ పాటిస్తూ, వ్యాయామం చేస్తూ ఈ ఔషధాన్ని వారానికి 15 మిల్లీ గ్రాముల చొప్పు తీసుకున్న వారు 72 వారాల వ్యవధిలో సగటున 21.8 కిలోల బరువు తగ్గారు. 5ఎంజీ తీసుకున్న వారు సగటున 15.4 కిలోల బరువు తగ్గారు. మన దేశంలో ఈ ఔషధం ధర 2.5 మిల్లీగ్రాముల వయల్‌కు రూ. 3,500, 5 మిల్లీ గ్రాముల వయల్ ధర రూ. 4,375 గా ఉంది.

# ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించాలి




- సీఎం చంద్రబాబు మొండివైఖరి విడనాడాలి
- లేదంటే కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం
- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా పోరాట సమితి నాయకుల హెచ్చరిక
- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నిరసన ప్రదర్శన

**రాజమహేంద్రవరం ,విశ్వం వాయిస్ న్యూస్:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఆమోదముద్ర తెలిపిన చంద్రబాబునాయుడి ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహ రించుకోవాలని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. మాలమాదిగల మధ్య చిచ్చు పెట్టేందుకు వర్గీకరణ అంశాన్ని తెరమీదకు తీసుకు వచ్చారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాజమండ్రి నగరంలో నిరసన ప్రదర్శన నిర్వహించి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు..తొలుత గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పోరాట సమితి నాయకుడు ఇసుకపట్ల రాంబాబు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి,సహజ సూత్రాలకు విరుద్ధమని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. వర్గీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రాంబాబు హెచ్చరించారు. మర్రి బాబ్జి మాట్లాడుతూ ఏపీ అసెంబ్లీ తీర్మానం సహజ సూత్రాలకు విరుద్ధమని విమర్శించారు. ఇది మాల,మాదిగల మధ్య చిచ్చు పెట్టే కుట్ర అని మండిపడ్డారు. ప్రజల మనోభావాలను గౌరవించకుండా వర్గీకరణ చేయడం తగదని హితవు పలికారు. ఏకసభ్య కమీషన్ గ్రామాల్లో సరిగా అధ్యయనం చేయకుండా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం,దానిపై కూటమి ప్రభుత్వం వర్గీకరణకు ఆమోదముద్ర వేయడం సమంజసం కాదన్నారు. పట్నాల విజయకుమార్ మాట్లాడుతూ వర్గీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో అనేక రాష్ట్రాలు ఉండగా రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వాలు ఎందుకు వర్గీకరణకు ఆమోదం తెలిపాయని ప్రశ్నించారు. ఇది రాజ్యాంగాన్ని హేళన చేయడమేనని విమర్శించారు. గతంలో 152 సీట్లు ఉన్న ప్రభుత్వం 11 సీట్లకు పరిమితమైందని ఇప్పుడు కూటమి ప్రభుత్వం నిర్ణయం మార్చుకోకపోతే 163 సీట్లు నుంచి సున్నాకు పరిమితం చేస్తామని విజయకుమార్ హెచ్చరించారు. బద్దే జార్జి ఆంథోని మాట్లాడుతూ ఈ వర్గీకరణ కుట్ర పూరితంగా చేశారని మండిపడ్డారు. ఈ వర్గీకరణ చెల్లదని అన్నారు. సుప్రీం తీర్పు సమంజసం కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం వర్గీకరణకు ఆమోదం తెలపడం సబబుకాదని, వెంటనే ఉపసంహరించుకోవాలని జార్జి ఆంథోని హితవు పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రదర్శనగా బయలుదేరి సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకుని ఒక వినతిపత్రం అందజేశారు. ప్రదర్శనలో పోరాట సమితి నాయకులు నక్కా వెంకటరత్నంరాజు, కోరుకొండ చిరంజీవి,తాళ్ళూరి బాబు రాజేంద్రప్రసాద్,ఎల్.వి.ప్రసాద్,జంగం సుబ్బారావు,కొంకి రమేష్,పాము బాబురావు,గారా త్రినాథ్,కోనాల లాజర్,ఉల్లం రవి,రాజాం రవి, గారా అప్పారావు,ఏలేటి రాజారావు, బీర విజయకుమార్, దేవబరుకుల కామేశ్వరరావు సోమాబత్తుల విజయకుమార్, పాక సురేష్,చీరా రాజు,సి.హెచ్. సుబ్బారావు, దువ్వాడ రాజు, సూరిబాబు, ఎస్.రత్నం, యడ్లపల్లో శ్రీనివాస్,పరమట గణేశ్వరరావు, ఏనుగుపల్లి రామకృష్ణ,సుందరపల్లి అనిల్,గుర్రం అనిల్,బాబి,పెద్ద తదితరులు పాల్గొన్నారు.


మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# ముఖ్య పండగల దృష్ట్యా మార్చి 28వ తేదీనే జీతాలు జమ చేయండి

## ఏపీ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్



**పిడుగురాళ్ల, విశ్వంవాయిస్ న్యూస్**

రాబోవు ముఖ్య పండగల దృష్ట్యా అనగా మార్చి 30 వ తేదీన ఉగాది, మార్చి 31 వ తేదీన రంజాన్ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పండగలకు ముందుగానే అనగా మార్చి 28 లేదా 29 వ తేదీనే, మార్చి నెల జీతాన్ని ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ ప్రభుత్వాన్ని కోరారు.

అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన కరువు భత్యాలను ( డి.ఎ ) మంజూరు చేయాలని, తక్షణమే మధ్యంతర ప్రకటిం చాలని, 12 వ పే రివిజన్ కమిషన్ ను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# శ్రీ క్షేత్రంలో సంతాన లక్ష్మికి పంచామృత అభిషేకాలు

**విజయనగరం, విశ్వంవాయిస్ న్యూస్**

ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సంతాన లక్ష్మి కి పంచామృత అభిషేకాలు చేశారు .శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు ,అంపోలు లక్ష్మీనరసింహచార్యులు వేదమంత్రాల నడుమ సంతాన లక్ష్మికి ప్రత్యేక పూజలు చేశారు .ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు పాల్గొన్నారు.







## మున్సిపల్ కార్మికుల సమస్యలు

# పరిష్కరించాలని కార్మికులు ధర్నా





**పిడుగురాళ్ల, విశ్వంవాయిస్ న్యూస్**

మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి , అనంతరం కమిషనర్ పర్వతనేని శ్రీధర్ కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్య దర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పారిశుద్ధ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని , చెప్పులు, సబ్బులు, నూనెలు, యూనిఫామ్ వెంటనే ఇవ్వా లని, ఐదు మచ్చల పాయింట్లు రద్దుచేసి ఒకే మచ్చల పా యింట్ దగ్గర హాజరు నిర్వహించాలని, ఎండలు తీవ్రంగా ఉన్నందున పని ప్రదేశాల్లో మంచినీళ్ల, సౌకర్యం కల్పించాలని, పండగ సెలవులు ,క్యాజువల లీవులు, అమలు చేయాలని, టిఎల్ఎఫ్ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనం వెంటనే విడుదల చేయాలని, కరోనా సమయం నుండి పనిచేస్తున్న కార్మికులను వెంటనే ఆప్కాస్ గా చేర్చాలని, అకారణంగా తొలగించిన కాంద్రగుంట మేరమ్మని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. పనిబారం తగ్గించాలని, అదనపు పనులు చేసిన కార్మికులకు రెండు ఆఫ్ డ్యూటీలు కలిపి ఒకరోజుగా పరిగణించాలని, ఆప్కాస్ సమస్తను రద్దుచేసి , ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికులను పర్మి నెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో పారిశుద్ధ కార్మికులు కుంభ కొండలు ,ప్రతాపు, మార్తమ్మ, దేవుళ్ళ పరమేశు, చల్లా పద్మ, మేరీ గ్రేస్ ,దేవి, ఎలమంద, కంప సాగర్, బత్తుల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# యాతగిరి మధ్వ పంచాంగం సమర్పణ

**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్**

గత 54 సంవత్సరాలుగా విడుద లవుతున్న యాతగిరి మధ్వపంచాంగం మాధ్వ గ్ర స్తులకు అందుబాటులోకి తీసుకొచ్చామని, శ్రీర మాస హిత సత్య దేవమందిరంలో గురుదేవులైన శ్రీ సత్యాత్మతీర్థ స్వామిజీ స్మరణతో భగవంతునికి సమర్పణచేసామని ప్రచురణ కర్త డాక్టర్ యాతగిరి పరశురామ్ తెలిపారు. పంచాంగం ప్రతులను స్వామివారికి మాధ్వపురోహితులు యాతగిరి మధ్వేష్ సమర్పించి ప్రత్యేక పూజలు చేసారు.ఈ విశ్వావసు నామపంచాంగం కావలసినవాళ్లు ఫోనులో గాని వాట్సాప్ ద్వారా వారి చిరునామా తెలియపరచిన ఉచితంగా అందజేయపడుతుందని వివ రించారు. ఈ సంవత్సరం పంచాంగం లో సంధ్యావందనాలు, గురు మంత్రం, గోపూజ, అమావాస్య తర్పణం, గ్రహణ విశేషాలతో



పాటు రాశి ఫలాలు ప్రచురించడం జరిగిందన్నారు. ఉత్తరాది మఠాధితులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ పవిత్ర స్థానం ఆచరించిన కుంభమేళా విశేషాలు, ఉత్తర భారత దేశంలో ఉత్తరాది మఠాధితులు ఆధ్యాత్మిక పర్యటన, అయోధ్య రాములవారికి సమర్పించే స్వర్ణ రజిత ధనుర్భావన విశేషాలు, దామోదర స్తోత్రం, అష్టవిమ్సతి మూర్తి స్తుతి:, శ్రీ సత్యాత్మ తీర్థ శ్రీపాద విరచిత శ్రీ సత్య ప్రమోద తీర్థ స్తుతి:, ముంబై నగరంలో శ్రీమహులి ఆచార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మహా భారత మంగళ మహో త్సవం, గోపూజ మహిమపై పండిత కానుగోవి ప్రసంగం. యువాత్మ చే సైంటిస్ట్ డాక్టర్ జయతీర్థకు సన్మాన విశేషాలు, ఈ సంవ త్సరం భాగ్యనగరంలో శ్రీ ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామి చాతుర్మాస్యదీక్ష విశేషాలు, గో పద్మ వ్రతం, వైశ్య దేవ మంత్రం , గురువుల నామ స్మరణ వైభ వం (స్వానుభవం) ప్రస్తావించడం జరిగిందని వివ రించారు.

# సాంకేతికతతో విద్య వ్యవస్థలో సమూల మార్పులు



**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్**

## సమాజ ప్రయోజనకరముగా పరిశోధనలు కొనసాగాలి. ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ఉపకులపతి, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆధునిక సాంకేతికతను జోడించి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావచ్చు అని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, ఉపకులపతి, ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు. వర్సిటీ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో బహుళ క్రియాత్మక పదార్థాలలో ఉద్భవిస్తున్న పోకడలు మరియు పురోగతులు అంశంపై రెండు రోజుల యు జి సి జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. కార్యక్రమానికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే. గంగాధరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వవి ద్యాలయాల్లో జరుగుతున్న పరిశోధనలు సమాజానికి ప్రయోజనకరంగా మారాలని తెలిపారు. నూతన విద్యా విధానం వల్ల విద్య రంగంలో సంస్కరణలు రావడంతో పాటు, కొన్ని సవాళ్లు కూడా ఎదురుకోవాల్సి వస్తుందని చెప్పారు. దేశంలోకి ప్రైవేట్ యూనివర్సిటీల రాకతో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో పరిశోధన ఇతర అంశాలను పటిష్ట పరచి విద్యార్థులను ఆకర్షించే విధంగా అడుగులు వేయాలని సూచించారు. భవిష్యత్తు కాలంలో క్వాంటం ఫిజిక్స్ నిష్ణాతులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయని తెలిపారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే. గంగాధరరావు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర రోజురోజుకు పెరుగుతుందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు, పరిశోధకులు దృష్టి సారిస్తేనే ఉత్తమ ఫలితాలను పొందవచ్చు అన్నారు. గృహ వినియోగానికి ఉపయోగపడే పరికరాల నుండి, స్పేస్ టెక్నాలజీకి అనుగుణంగా పరికరాల తయారీలో ఫిజిక్స్ పాత్ర కీలక మన్నారు. అన్ని రంగాల్లో టెక్నాలజీతో సమూల మార్పులు జరుగుతాయని వివరించారు. వర్సిటీ రెక్టర్ ఆచార్య కే. రత్నశిలామణి మాట్లాడుతూ స్పేస్ టెక్నాలజీ రోబోటిక్స్ వంటి రంగాలలో ఉపాధి అవకాశాలను కైవసం చేసుకునేందుకు ఆ దిశగా విద్యార్థులు ప్రయత్నాలు కొనసాగించాలని కోరారు. మెటీరియల్ తయారీ మరిన్ని నవకల్పనలు రావాలని చెప్పారు. వర్సిటీ రిజిస్టర్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ సమాజంలో ప్రతి రంగంలో వినియోగిస్తున్న వస్తువుల తయారీలో జీవ సాంకేతికత అంశాలు ప్రాధాన్యం కలిగి ఉన్నాయని తెలిపారు. సాలి పురుగు నుండి విడుదలయ్యే ఫైబర్ను బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ తయారీకి వినియోగిస్తున్నారని తెలిపారు. జాతీయ సదస్సు డైరెక్టర్ ఆచార్య చేబ్రోలు లింగరాజు మాట్లాడుతూ , వర్సిటీ, యూజీసీ సౌజన్యంతో నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు 150 పైగా పరిశోధన వ్యాసాలు వచ్చాయని తెలిపారు. వివిధ రంగాలలో నిష్ణాతులచే ఉపన్యాసాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఉత్తమ పరిశోధన వ్యాసాలను అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితం చేస్తామని వెల్లడించారు. పర్యావరణ హితమైన సాంకేతికతో కాలుష్య నివారణ డి ఆర్ డి ఓ సైంటిస్ట్ డాక్టర్ కే. వీరబ్రహ్మం. పర్యావరణహితమైన సాంకేతికతో ఎలాంటి కాలుష్య నివారణ చేపట్టవచ్చని డి ఆర్ డి ఓ సైంటిస్ట్ డాక్టర్ కే. వీరబ్రహ్మం అన్నారు. తొలి రోజు జాతీయ సదస్సులో కీలక ఉపన్యాసం అందిస్తూ... పెరుగుదల కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా నిర్ణయించిన చెత్తబుట్టలో వేయాలని సూచించారు. పాలిథిన్ ప్లాస్టిక్ బ్యాగులు భూమిలో కలవడానికి దాదాపు 500 సంవత్సరాలు పడుతుందని చెప్పారు. ఈ సంచులను వినియోగించడం వల్ల కాలుష్య కారణంతో పాటు, పశు వులు తినడం వల్ల ప్రాణహాని నెలకొంది అన్నారు. ప్లాస్టిక్ వాటికి ప్రత్యామ్నాయంగా డి ఆర్ డి ఓ వారు బయో డీగ్రేడబుల్ సాంకేతికత తో బ్యాగులను తయారు చేయటం, పరిశ్రమల ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వటం, అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు, ఎం ఎస్ ఎం ఈ, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి బయో డిగ్రేడబుల్ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఏకకాల వినియోగించే ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లేట్లు, కప్స్ తదితర వస్తువుల తయారీపై నిషేధం ప్రకటించింది. బయో డిగ్రేడబుల్ క్యారీ బ్యాగులు 90 నుండి 120 రోజుల్లో ఎరువుగా మారుతుందని, పశు వులు ఆహారముగా తిన్న ఎలాంటి నష్టాలు ఉండవని తెలిపారు. ఇదే టెక్నాలజీతో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు, ప్రసాదాల విక్రయాలకు అనుగుణంగా ప్యాకెట్లను తయారుచేసామని చెప్పారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వీరయ్య, ఓ ఎస్ డి, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ రవికుమార్, సదస్సు కో కన్వీనర్ ఆచార్య వి రవికుమార్, ఆచార్య జి నాగరాజు, విశ్రాంత ఆచార్యులు వీరయ్య, దూర విద్యా కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్, వర్సిటీ పీజీ ప్రవేశాల సంచాలకులు ఆచార్య బ్రహ్మాజీ, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 5 నుండి శ్రీరామ నవరాత్రి మహోత్సవాలు

**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్**

శతాబ్దాల ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పిఠాపురం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏప్రిల్ 5 నుండి 13వ తేదీ వరకు శ్రీరామనవమి నవరాత్రి మహోత్సవాలు భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య అర్చకులు మైలవరపు శ్రీనివాసాచార్యులు తెలిపారు. మధ్య తంత్రసారోక్త సాంప్రదాయానుసారం పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 5 తారీకు సాయంత్రం 6 గంటల నుండి స్వామివార్లను పెళ్లి కుమారుడు పెళ్లి కుమార్తెగా చేసే పూజలతో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతుందని, 6 తారీఖున శ్రీరామనవమి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు జరుగుతుందని, భక్తులందరి సమక్షంలో స్వామివారి కల్యాణోత్సవం వేద పండితులచే నిర్వహించబడి అందరికీ స్వామివారి అక్షింతలను అందజేస్తారని అన్నారు. 7 తారీఖున రాత్రి 8 గంటలకు సదస్యం జరుగుతుందన్నారు. 8వ తారీకు ఏకాదశి పర్వదిన సందర్భంగా ఉదయం విష్ణు సహస్రనామ పారాయణం జరుగుతుందని, 9వ తారీఖున సాయంత్రం నాలుగు గంటల నుండి గరుడ వాహనంపై నగర పురవీధులలో నిర్వహిస్తున్నామన్నారు, పదో తారీకు రాత్రి 8 గంటల నుండి ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని, 11 వ తారీకు ఉదయం 6 గంటల నుండి లక్ష తులసి పూజ రాత్రి ఏడు గంటలకు



భజన ఎనిమిది గంటలకు పుష్ప ఉత్సవం 9 గంటలకు శ్రీ పుష్ప యాగం జరుగుతుందన్నారు. 12వ తారీకు ఉదయం 5 గంటల నుండి అభిషేకాలు, పాదుకా పట్టాభిషేకం జరుగు తుందన్నారు. 13వ తారీకు సాయంత్రం 6 గంటలకు నుండి కోలాటం రాత్రి 8 గంటల నుండి శ్రీ రామ రాజ్య దర్బర్ సేవా కార్యక్రమం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమాలలో భక్తులందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా ఆయన కోరారు .

# రైతులు కార్మికులు పెండింగ్ బకాయిలు చెల్లించాలి

**చోడవరం, విశ్వంవాయిస్ న్యూస్**

రాష్ట్రంలోనే సహకార రంగంలో నడుస్తున్న ఏకైక షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వాలు ఆదుకో పోవడంతో బ్యాటరీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది ఈఏడాది క్రాసింగ్ నిన్న అవాంత రాలు ఒడిదురుకులతో రోజు తరబడి ఆగిపోయిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు ఈ ఏడాది క్రాసింగ్ జనవరి నెల ప్రారంభమైనప్పటికీ చక్కెర కర్మాగారంలో బాయిలర్ సాంకే తిక లోపాలు టర్బన్ పవర్ సమస్యలు వల్ల ఇటు రైతాం గానికి అటు ఫ్యాక్టరీకి ఎంతో ఆర్థిక భాగం పడ్డాదని ఎంతో నష్టాల్ల కూరుకుపోయిందని సకాలంలో రైతులు పేమెంట్లు కార్మికులు జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందని గోవాడ సుగర్ ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో షుగర్ ఫ్యాక్టరీ మెయిన్ గేట్ వద్ద మహాధర్నాన్ని నిర్వహించారు యాజమాన్యం నిర్లక్ష్యం ప్రభుత్వ వైఫల్యం వల్ల కార్మికులకు రైతులకు సకాలంలోపేమెంట్లు చెల్లించి పోవడం వల్ల రైతాం గంఅంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని స్థానిక ప్రజాప్రతి తులు ఫ్యాక్టరీ రైతుల కోసం పట్టించుకోరా ఎన్నికల ముందు రైతే అంటే గుర్తొస్తారా ప్రభుత్వం ప్రోత్సహం లేదా రైతు సంక్షేమాన్ని నిర్వీర్యం చేసిన ప్రభుత్వాలు ఎన్నాళ్ళ కొనసాగవని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల హామీలు ఏమయ్యాయని



రైతులంటే చిన్నచూపు చూసినా ప్రభుత్వాలు ఏప్రభుత్వం నిలబడదని రైతులు కష్టార్థం రైతు లను మోసం చేసిన ప్రభుత్వాలు నోటితోనే బుద్ధి చెబుతారని పరిరక్షణ పోరాట కమిటీ చెరుకు రైతు సంఘం రాష్ట్ర కార్య దర్శి మార్పు సూర్యనారాయణ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు,, రైతులు పండించిన పంటకు ప్రభుత్వం సకాలంలో పేమెంట్లు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని 15 రోజులు పేమెంటు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన జీవోలో పొందుపరిచారని దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కార్మికులకు సకాలంలో పేమెంట్లు చేయవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేశారు అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డివెంకన్న మాట్లాడుతూ సహకార రంగంలో రాష్ట్రంలోనే తలమానికంగా ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్న ఈ ఫ్యాక్టరీ భవిష్యత్తు పాలకుల శాపంగా మారిందని ప్రభుత్వానికి శక్తి శుద్ధి లేదని రైతు సంక్షేమాన్ని కార్మిక సంక్షేమాన్ని నిర్వీర్యం చేసిందని ఇలాంటి ప్రభుత్వాలు ఇలాంటి ప్రజాప్రతితులు మనకు అవసరమా ఫ్యాక్టరీని సక్రమంగా నడపలేని అసమర్థత ఎండి ఫ్యాక్టరీ నుంచి తొలగించాలని తన స్వార్థ ప్రయోజనాల కోసమే కాపాడుకుంటున్నారని రైతుల మడుగుల కార్మికుల మనుగడ తమకుపట్టలేదని ఎంతోపేరుప్రఖ్యాతి గల రోజువారీ క్రషింగ్ సామర్థ్యం 5000టన్నులు ఆడిన ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీ ఇప్పు డు రోజువారీ క్రసింగ్ 2000కి దిగజారిపోవడం యాజమా న్యం నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యంగా ఉండడంవల్ల ఫ్యాక్టరీలో అనేక సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయని క క్రాసింగ్ సీజన్కి ముందు ఓవరాయిలింగ్ చేసేటప్పుడు మిషన్ ఏరి యాలో అరుగుదల పరిశీలించి వాటిని బాగు చేయించి బాధ్యత యాజమాన్యానికి లేదా రైతులు ఏమైపోతేనేమీ కార్మి కులు ఏమైపోతే నేమి నాకు జీతం వస్తే సరిపోతుంది కమి షన్ వస్తే సరిపోతుంది అన్న స్వార్థం తో ఎండి ఆలోచనా విధానాలు వల్ల ఈరోజు ఫ్యాక్టరీ రైతులు కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉందని డిమాండ్ చేశారు. అనంతరం రోడ్డు పై రైతు సంఘం నాయకులతో రోడ్డుపై బైఠాయించి చెరు కు రైతులు కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి.

# బాలాజీ నగర్ తండాలో నిరుపేద సుగాలీల ఇండ్లు కూల్చిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ధర్నా

## - తహసీల్దార్ కి అర్జీ ప్రజా సంఘాలు

**నకరికల్లు, విశ్వంవాయిస్ న్యూస్**

పిడిఎం జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్వలి మాట్లాడుతూనకరికల్లు మండలం బాలాజీ నగర్ తండాకి చెందినసుమారు 40 కుటుంబాల నిరుపేద సుగాలీలకు 1989 ప్రాంతంలో ఆనాటి ప్రభుత్వం ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు మంజూరు చేయడం జరిగిందని దానిలో లబ్ధిదారులు గుడిసెలు వేసుకుని నివసిస్తుండగా అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కాట్రావత్ సాంబయ్య నాయక్ ఆ భూమినీ కాజేయాలని ఉద్దేశంతో పేదలు నివసిస్తున్న గుడిసెలను తగులు పెట్టించి వారిపై దౌర్జన్యం చేశాడని దీనిపై బాధితులంతా కోర్టును ఆశ్రయించగా హైకోర్టు వారు నిరుపేద సుగాలి కుటుంబాలందరికి మరల పట్టాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ నీ ఆదేశించడం జరిగిందని సుగాలీలు మరలా గుడిసెలు నిర్మించుకొని ఉంటున్న క్రమంలో తన ఆలో చన మారని కాట్రావత్ సాంబయ్య నాయక్ మరల ఈ



పేదలపై దౌర్జన్యా లకు పాల్పడుతూ ఉన్న గుడిసెలను పూర్తిగా బుల్డోజర్తో కూల్చివేసాడని దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని సాంబయ్య నాయక్ను వెంటనే అరెస్టు చేయాలని ఈరోజు నకరికల్లు మండల తాసిల్దార్కి అర్జీ ఇస్తూ మాట్లాడారు.స్పందించిన తహసీల్దారు నిందితులపై చర్యలు తీసు కుంటా మని బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పిడిఎం జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు వై వెంకటే శ్వరరావు, బాధితులు, కృష్ణనాయక్, రామునాయక్, కేతావత్ అంజి నాయక్ మరో 20 కుటుంబాల నిరుపేద సగాలీలు పాల్గొన్నారు.

# మంత్రి ఫరూక్ సతీమణి మృతికి ఎమ్మెల్యే డా.చదలవాడ సంతాపం

**నరసరావుపేట, విశ్వంవాయిస్ న్యూస్**

రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సతీమణి షైనాబ్ మృతికి నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవిందబాబు సంతాపం తెలిపారు. షైనాబ్ మృతితో విషాదంలో ఉన్న ఫరూక్ కుటుంబానికి ఎమ్మెల్యే డా.చదలవాడ సానుభూతిని తెలిపారు.ఫరూక్ కుటుంబానికి అల్లా మనోధైర్యాన్ని అందించాలని ప్రార్థించారు.



## సమ్మర్ హీట్ పెంచేస్తున్న
# ఈ బ్యూటీని చూసారా?



వేసవి తాపం అంతకంతకు పెరుగుతోంది. ప్రతి సంవత్సరం భూమిపై 4 డిగ్రీల అదనపు ఉష్ణోగ్రత పెరుగుతోందని ఆందోళనకర రిపోర్టులు అందుతున్నాయి. భారతదేశంలో 40డిగ్రీల నుంచి 50 డిగ్రీల సెల్సియస్ కి ఉష్ణోగ్రత పెరుగుతోందనే భయాందోళనలు ఉన్నాయి. ఈ పరిస్థితి రావడానికి ముందే, సమ్మర్ ని మరిగిస్తోంది బాలీవుడ్ బ్యూటీ సోనమ్ బజ్వా. సోషల్ మీడియాల్లో నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లతో మంటలు పెట్టే ఈ బ్యూటీ ఈ వేసవిని స్పెషల్ లుక్ తో మరిగించింది. బ్రాలెట్ - బ్యాగీ డెనిమ్‌లలో సోనమ్ బజ్వా ఉబెర్ కూల్ స్టైల్ గుబులు రేపుతోంది. సోనమ్ బజ్వా అందరి దృష్టిని ఆకర్షించడం ఇప్పుడే కొత్తేమీ కాదు. చిట్టి పొట్టి గౌన్ లతో కుర్రకారు గుండె గిల్లడంలో, పొట్టి నిక్కర్లు బికినీల్లో వేడెక్కించడంలోను ఈ అమ్మడు ఎప్పుడూ స్పీడ్ గా ఉంటుంది. ప్రస్తుతం వేసవి కోసం స్పెషల్ లుక్స్ తో చెలరేగిపోతోంది. తాజాగా రిలీజ్ చేసిన బ్లాక్ అండ్ వైట్ చిక్ సమ్మర్ లుక్ వైరల్ గా మారుతోంది. సమ్మర్ స్టైల్ ని ఎలివేట్ చేస్తూ క్లాసిక్ డెనిమ్ లుక్ లో బజ్వా అద్భుతంగా కనిపిస్తోంది. తెల్లటి బ్యాగీ షర్ట్, మోనోక్రోమ్ బ్రాలెట్‌ను ఈ భామ ధరించింది. బ్యాగీ డెనిమ్‌లో సోనమ్ బజ్వా కూల్ గర్ల్ స్టైల్ హీట్‌ను మరింత పెంచేస్తోందంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. పంజాబీ పరిశ్రమ నుంచి బాలీవుడ్ కి వచ్చిన సోనమ్ బజ్వా తదుపరి -సనమ్ తేరి కసమ్ - ఫేం హర్షవర్ధన్ రాణే సరసన నటించనుంది. హౌస్‌ఫుల్ 5-లోను బజ్వా నటిస్తోంది. ఇప్పటికే తన పాత్ర షూటింగ్ పూర్తి చేసింది. ఇప్పుడు హర్షవర్ధన్ రాణే రొమాంటిక్ చిత్రం -దీవానియాత్‌లో నటించడానికి సిద్ధంగా ఉంది.

## ఆ కలలేంటి రాశీ?



సెట్‌లో ఉన్నా, ప్రయాణిస్తున్నా లేదా ఇంట్లో ఉన్నా మంచి భోజనం తప్పనిసరి. పగటి కలలు కనాలి కానీ, ఇలా ప్లేట్‌లో ఐటమ్ తినేప్పుడు కూడా కలలు కనడమేంటి? చూస్తుంటే ఏదో తేడా కొడుతోంది రాశీ! తింటూ తింటూ అరిటాకులోనే నిదురపోతుందా ఏమిటో..! ఇవాళ భోజనంబు.. వింతైన వంటకంబు! అంటూ మాయావి ఘటోత్కచుడు వంటకాలన్నీ గుటకాయ స్వాహా చేసినట్టే, రాశీ కూడా కళ్ల ముందే ఉన్న ఆ వంటకాలన్నిటినీ స్వాహా చేసేయకుండా ఎందుకు ఈ తాత్సారం? రాశీ ఖన్నా మంచి ఫుడీ అని తెలుసు కానీ, మరీ ఈ రేంజు ఫుడీనా? సెట్‌లో ఉన్నా, ప్రయాణిస్తున్నా లేదా ఇంట్లో ఉన్నా మంచి భోజనం తప్పనిసరి. ఇదిగో ఇలా అరిటాకు నిండుగా వడ్డించుకుని మరీ తింటోంది. అయితే తినే ముందు అలా ఏమరుపాటుగా కునుకుపాటు పడిందా ఏమిటీ...! రాశి తన తాజా పోస్ట్‌లో తనలోని ఆహార ప్రియత్వం తాలూకా సాహసాల గురించి అభిమానులకు లీకులిచ్చింది. నోరూరించే దక్షిణ భారత రుచికరమైన వంటకాలను ఆస్వాదించడంలోనే కాదు వరల్డ్ వైడ్ ఏ వెరైటీ ఉన్నా తన నాలుకకు అందాల్సిందేనని భావిస్తుంది. ఫుడ్ కోమాతో పగటి కలలు కనడం అనే శీర్షికను ఇచ్చింది దీనికి. మొత్తానికి అరిటాకులో భోంచేసి తెలుగు వారి సంస్కృతిని గుర్తు చేసింది. ప్లాస్టిక్ ప్లేట్ ల యుగంలో అప్రయత్నంగా రాశీ చేసిన ఈ ప్రయత్నం మంచిదే. సబర్మతి రిపోర్ట్ లో నటించిన తర్వాత తదుపరి ప్రాజెక్ట్ గురించి రాశీ ఇంకా వెల్లడించలేదు. ప్రస్తుతం వరుసగా భారీ ప్రాజెక్టుల కోసం చర్చలు సాగిస్తోంది.

### మరోసారి అన్న కోసం
# రానున్న ఎన్టీఆర్



దేవర తర్వాత మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ చాలా బిజీ అయిపోయాడు. ఎన్టీఆర్ లైనప్ లో పలు భారీ సినిమాలున్నాయి. ప్రస్తుతం బాలీవుడ్ లో అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో హృతిక్ రోషన్ తో కలిసి వార్2 సినిమా చేస్తున్న ఎన్టీఆర్ ఆ సినిమా తో బాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్న విషయం తెలిసిందే. వార్ 2 సినిమాను పూర్తి చేసుకుని ప్రశాంత్ నీల్ సెట్స్ లో జాయిన్ కానున్నాడు తారక్. ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ఇప్పటికే మొదలవగా, ఎన్టీఆర్ లేని సీన్స్ ను తెరకెక్కిస్తున్నాడు నీల్. అటు వార్2, ఇటు ప్రశాంత్ నీల్ సినిమాలపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మరోవైపు ఎన్టీఆర్ తో పాటూ అతని అన్న కళ్యాణ్ రామ్ కూడా పలు సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నాడు. డెవిల్ తర్వాత కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న సినిమా అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో విజయశాంతి పవర్‌ఫుల్ రోల్ లో నటిస్తున్న సంగతి తెలిసిందే. తల్లీ కొడుకుల నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా టీజర్ ను రీసెంట్ గా రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ కు ఆడియన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. టీజర్ తోనే సినిమాపై బజ్ పెంచుకున్న అర్జున్ సన్నాఫ్ వైజయంతీని సమ్మర్ రేస్ లో నిలబెట్టాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అయితే గత కొన్ని సినిమాలుగా కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన సినిమాల ప్రీ రిలీజ్ ఈవెంట్లకు ఎన్టీఆర్ గెస్టు గా వచ్చి తన అన్న సినిమాను సపోర్ట్ చేయడం అందరం చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు అర్జున్ సన్నాఫ్ వైజయంతీ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు కూడా ఎన్టీఆర్ గెస్ట్ గా వచ్చి తన అన్నకు సపోర్ట్ చేస్తాడని తెలుస్తోంది. ఈ ఈవెంట్ ను హైదరాబాద్‌లోనే నిర్వహించి, తారక్ ను గెస్టుగా తీసుకొస్తే సినిమాకు మరింత హైప్ వచ్చే అవకాశముందని నిర్మాతలు భావిస్తున్నారట. అయితే ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ఇంకా టైమ్ ఉండటంతో ఈ విషయంపై మున్ముందు క్లారిటీ వచ్చే ఛాన్సుంది.



# ఆలియా నా మొదటి భార్య కాదు!



అలాంటి ఓ సంఘటన గురించి బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు.
తమ ఫేవరెట్ హీరోహీరోయిన్ల కోసం ఫ్యాన్స్ ఎలాంటి పనులు చేయడానికైనా వెనుకాడరు. కొన్ని సార్లు ఫ్యాన్స్ చేసే పనులు అందరినీ ఆశ్చర్యపరిస్తే, మరికొందరు చేసే పనులు కామెడీగా కూడా ఉంటాయి. అలాంటి ఓ సంఘటన గురించి బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. రణ్‌బీర్ కపూర్ అందం గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. బాలీవుడ్ లోనే కాదు, మిగిలిన ఇండస్ట్రీల్లో కూడా ఆయనకు ఎంతో మంది ఫ్యాన్స్ ఉన్నారు. ఇంకా చెప్పాలంటే రణ్‌బీర్ కు లేడీ ఫ్యాన్సే ఎక్కువగా ఉంటారు. అయితే గతంలో రణ్‌బీర్ ను అభిమానించే ఓ లేడీ ఫ్యాన్ చేసిన పనిని ఆయన షేర్ చేసుకున్నాడు. రణ్‌బీర్ ను అమితంగా ఇష్టపడే ఒక లేడీ ఫ్యాన్ చేసిన ఫన్నీ విషయాన్ని రణ్‌బీర్ బయటపెడుతూ, ఆలియా తన మొదటి భార్య కాదని, తన మొదటి భార్య వేరే ఉందని షాకిచ్చాడు. తనను బాగా ఇష్టపడే ఓ అభిమాని, తాను ఊర్లో లేని టైమ్ లో బ్రాహ్మణుడిని తీసుకొచ్చి తన ఇంటి గేట్ ను పెళ్లి చేసుకుందని రణ్‌బీర్ తెలిపాడు. గేట్ కు పువ్వులు, బొట్టు పెట్టి రణ్‌బీర్ తో నా పెళ్లి అయిపోయిందని వాచ్‌మెన్ తో చెప్పి వెళ్లిందట రణ్‌బీర్ వీరాభిమాని. ఈ విషయం తెలిసిన వెంటనే తాను షాకయ్యానని, అందుకే ఆమే నా మొదటి భార్య అని, అయితే ఆమెను తాను ఇప్పటివరకు కలవలేదని, ఆమెను కలిసే రోజు కోసం ఎదురుచూస్తున్నట్టు రణ్‌బీర్ వెల్లడించాడు. ఇదే ఇంటర్వ్యూలో తన భార్య ఆలియా గురించి కూడా రణ్‌బీర్ మాట్లాడాడు. ఆలియా లాంటి గొప్ప పార్ట్‌నర్ తనకు దొరకడం అదృష్టమని చెప్పిన రణ్‌బీర్, ఆమె ఒక అద్భుతమన్నాడు. ఆలియాకు కూడా సినిమాల్లోకి రాక ముందు నుంచే రణ్‌బీర్ అంటే ఎంతో ఇష్టం. రాక్ స్టార్ ఈవెంట్ లో మొదటిగా రణ్‌బీర్- ఆలియాకు పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత అది స్నేహంగా మారి, ఆ తర్వాత ప్రేమగా మారింది. వీరిద్దరూ 2022లో పెళ్లి చేసుకోగా, వీరికి ఇప్పుడు రాహా అనే కూతురుంది.

# చీరలో హీటెక్కించే అందం!

అంతే కాదు, సీరియల్స్‌లో సంపాదించిన క్రేజ్‌ను మెయిన్ స్ట్రీమ్ సినిమాల్లో తనకు ఓ ప్రత్యేకమైన ప్లేస్ సంపాదించుకోవడానికి ఉపయోగించుకుంటోంది. టెలివిజన్ స్క్రీన్ మీద ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్న నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అమ్మడు తెలుగు ప్రేక్షకులకు బుల్లితెర ద్వారా జనాలకు పరిచయమైంది. గుప్పెడంత మనసు సీరియల్‌లో జగతి మేడమ్ పాత్ర పోషించి యావత్తు టీవీ ప్రేక్షకులను తన వైపు తిప్పుకుంది. తక్కువ కాలంలోనే భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, సీరియల్‌తోనే కాకుండా వెబ్ సిరీస్, సినిమాల వైపూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. అంతే కాదు, సీరియల్స్‌లో సంపాదించిన క్రేజ్‌ను మెయిన్ స్ట్రీమ్ సినిమాల్లో తనకు ఓ ప్రత్యేకమైన ప్లేస్ సంపాదించుకోవడానికి ఉపయోగించుకుంటోంది. భర్త పూర్వాజ్ దర్శకత్వంలో వచ్చిన శుక్ర, మాటరాని మౌనమిది చిత్రాల్లో నటించి తన రేంజ్ చూపించింది. తన ఫ్యామిలీ లైఫ్‌ను బ్యాలెన్స్ చేసుకుంటూనే కెరీర్‌లో ముందుకు సాగుతోంది. పెళ్లి తర్వాత కెరీర్ స్లో అవుతుందనే భయాలను కాదనుకుని, మరింత బోల్డ్‌గా తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ ఫ్యాన్స్‌కు ఎప్పటికప్పుడు గ్లామరస్ ట్రీట్స్ ఇస్తోంది. ఇప్పుడు లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన ఈ లేటెస్ట్ పిక్ సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. పార్కింగ్ ఏరియాలో కార్ దగ్గర స్టైలిష్ లుక్‌లో స్టిల్స్ ఇచ్చిన జ్యోతి, అందంగా ఉండటమే కాదు, మోడరన్ అండ్ ట్రెడిషనల్ మిక్స్‌లో ఎట్రాక్ట్ చేసేలా ఫోజు ఇచ్చింది. లైట్ బ్లూ కలర్ శారీ, అందంగా మెరిసే పచ్చటి బ్లౌజ్‌లో ఆమె సింప్లిసిటీతో కూడిన హొయలు చూపించేసింది. చేతిలో కీ హోల్డర్ పట్టుకుని, అటు కార్ వైపు వాలి స్టన్నింగ్ లుక్ ఇచ్చిన స్టైల్ అందరినీ ఇంప్రెస్ చేసింది. మరీ ముఖ్యంగా, ఆమె ఇచ్చిన క్యాప్షన్ – "ఇది గమనించబడటం గురించి కాదు, గుర్తుంచుకోవడం గురించి." అంటూ చెప్పిన విధానం అభిమానులను ఫిదా అయ్యేలా చేసింది. ఫ్యాన్స్ జ్యోతి లుక్స్‌పై సూపర్ రెస్పాన్స్ ఇస్తున్నారు. "జగతి మేడమ్.. ఈ స్టిల్ స్టన్నింగ్" అంటూ కామెంట్లు పెడుతున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com